నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
గురువారం
02.09.2025

# ఎన్టీఆర్ నగర్ సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలోని పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ కాలనీలలో కొంతమేర డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెల్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులుమొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీలలో కొన్నిచోట్ల డామేజ్ అయిన మ్యాన్ హోల్ మూతలను వెంటనే మార్చి కొత్తవి అమర్చాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. కాలనీలలో స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ ఓవర్ ఫ్లో, పారిశుధ్యనికి సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు కార్పొరేటర్ కి వివరించగా, కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీ వాసులు తెలియచేసిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, గోపాల్, అరుణ, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, ఖాజా, ఖాజా మియా, రాజు, గోపి పాస్టర్, ఖలీమ్, నాగరాజు, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్, అక్బర్, జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యూ.జీ.డి సెక్షన్ నాగరాణి, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకట్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ కళాశాల బిల్డింగ్ లో షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం

## పరిస్థితి నీ అదుపులోకి తెచ్చిన అగ్ని మాపక సిబ్బంది

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదీనాగూడ నారాయణ కళాశాల బిల్డింగ్ లో షాట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి మంటలు చేలరేగి బిల్డింగ్ లో దట్టమైనపొగ కమ్ముకోవడంతో కళాశాల యాజమాన్యం అప్రమత్తమై విధ్యారులను వెను వెంటనే బయటకు తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడంతో కళాశాల యాజమాన్యం, స్థానిక ప్రజలు ఊపిరి పిల్చుకున్నారు.





# దేవరకొండలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

**దేవరకొండ నీలగిరి వార్త**

గిరిజన సంక్షేమ శాఖ దేవరకొండ డివిజన్లోని విద్యాసంస్థలు ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాల నందు విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎస్సి 2025 26 విద్యా సంవత్సరం పరీక్షలపై అవగాహన మోటివేషన్ తరగతులు ప్రభుత్వ వై టి సి పెంచికల్పహాడ్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గిరిజన సహాయ అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల పై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆయా సబ్జెక్టులపై సబ్జెక్టు నిపుణులు విద్యార్థులకు మెలకువలను నేర్పించారు అదేవిధంగా ఇంపాక్ట్ ఆర్గనైజేషన్ పి రవికుమార్ కే సాయి కిరణ్ జి అంజి రెడ్డి లు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక రుగ్మత మేనేజ్మెంట్ పై పరీక్షలు పరీక్షలలో కలిగే ఫోబియా కెరీర్ గైడెన్స్ గోల్డ్ సెట్టింగ్ లపై పిల్లలకు నివృత్తి చేయడం జరిగింది. విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధిస్తామని తమ విజయలక్ష్మి వరకు వెనుతిరిగేది లేదని ఈ సందర్భంగా విద్యార్థులు తెలిపారు ఈ కార్యక్రమానికి ఏ సి ఎం ఓ స్పోర్ట్స్ ఆఫీసర్ ఆయా ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది

- బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు!
- ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం
- మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు
- పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం
- 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 10:**

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం**

"ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం పైగా సీట్లు కాంగ్రెస్ వే**

రేపు (బుధవారం) జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ



భారీ విజయం సాధించబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. "గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు.. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతుంది" అని అన్నారు.

**అభివృద్ధికి పెద్ద పీట**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 'వరి వేస్తే ఉరి' అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం" అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

# మునిసిపల్ పోలింగ్ కు పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు
- కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 10:**

జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం న నిర్వహించే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలతో పాటు రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, స్ట్రాంగ్ రూం కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో జిల్లాలో పురపాలక ఎన్నికలను పకడ్బందీ చర్యలతో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 11 బుధవారం జిల్లా పరిధిలో ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీ లలో వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు.




క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. ఓటు హక్కు అందరి భాద్యత అని, ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్నికల సజావు నిర్వహణకు పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసి, మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు వివరించారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు సరిపడా బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసీల్దారు లక్ష్మి, ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్లు నరసింహ, రామదుర్గారెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి ఆర్ఆర్బి పరీక్షలు

**విజయవాడ,ఫిబ్రవరి10 నీలగిరి వార్త**

దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో ఆర్ఆర్బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్ష బుధవారం నుచి ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించి మాక్ టెస్టులను రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డైరెక్ట్ లింక్ ద్వారా ఉచిత మాక్ టెస్ట్లు రాయవచ్చు. అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా ఎలాంటి పాస్వర్డ్ లేకుండా ఈ ఉచిత మాక్ టెస్టును ఉపయోగించుకోవచ్చు. 11, 12 తేదీల్లో ఆన్లైన్ విధానంలో ఆర్ఆర్బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అడ్మిట్ కార్డులను సైతం ఇప్పటికే బోర్డు వెబ్సైట్లో పొందుపరిచింది. కాగా భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు దేశ వ్యాప్తంగా గల అన్ని రైల్వే జోన్లలో మొత్తం 368 పోస్టులతో సెక్షన్ కంట్రోలర్ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టింది. డిగ్రీతో ఈ నియామకాలను భర్తీ చేయనుంది. రామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ 2026) పరీక్షకు సంబంధించి దరఖాస్తుల సవరణకు ఫిబ్రవరి 11 వరకు అవకాశం ఇచ్చింది. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు రేపటితో గడువు ముగియనుంది. ఇక సీయూఈటీ యూజీ ప్రవేశ పరీక్ష మే 11 నుంచి 31 మధ్య ఆన్లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనుంది. ఈ పరీక్ష ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లో 2026-27 విద్యాసంవత్సరానికి పలు యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 13 భాషల్లో 37 సబ్జెక్టులకు ఈ పరీక్ష జరనుంది.

## గ్రామపంచాయతీ పరిధిలోని. వివిధ రకాల ప్రభుత్వభూములు. సర్వేచేయించాలని“

- తహశీల్దార్ వి.సరిత కు.వినతి పత్రం సమర్పించిన.

గ్రామ సర్పంచ్.డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 10**

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీపరిధిలోని.వివిధ రకాల ప్రభుత్వ భూములు.సర్వే చేయించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని. మండల తహశీల్దార్ కార్యాలయంలో.తహశీల్దార్. విసరిత కు.గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు,గ్రామ కంఠం. అసైన్డ్. మరియు.ఇందిర మ్మ. ఇళ్ల స్థలాలకు ఇచ్చిన భూమిని. సర్వే చేయించి. హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని.ఎవరికి కేటాయించని.మిగిలిన ఇళ్ల స్థలాలను గుర్తించాలని.అలాగే. కబరస్థాన్. స్థలాన్ని.సర్వే చేయించి.హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని.భవిష్యత్తులో గ్రామానికి. ప్రభుత్వంనిర్మించే. వివిధ రకాల.భవనాలకు. అవసరమైన.స్థలాలనుకాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని. వినతిపత్రం సమర్పించి నట్లు సత్యనారాయణ తెలిపారు.ఈసందర్భంగా.తహశీల్దార్ సానుకూలంగా స్పందించి త్వరలో. సర్వే చేయిస్తామని. హామీ ఇచ్చినట్లు. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు.




## వేములవాడ మహాశివరాత్రి కి సీఎం రేవంత్ రెడ్డిని అధికారిక ఆహ్వానాన్ని మంత్రి కొండా సురేఖ దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ అందజేత

వేములవాడ ఆలయ కార్యనిర్వాహక అధికారి రమాదేవి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో నిర్వహించనున్న జాతర మహోత్సవానికి హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు మంత్రి కొండా సురేఖ దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ ఆలయ కార్యనిర్వాహక అధికారి రమాదేవి ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి అధికారిక ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి కి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు ఇచ్చట ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు







## మాజీ సర్పంచ్ తార్య నాయక్ మృతి

ఆర్థిక సాయం అందజేసిన యూత్ అసోసియేషన్

**రామాయంపేట ఫిబ్రవరి 10 నీలగిరి వార్త**

హవేలిఘన్పూర్, మండల పరిధిలోని కొచ్చేరుతండాకు చెందిన మాజీ సర్పంచ్ మూడవత్ తార్య నాయక్ (56) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం కన్నుమూశారు. ఆయన మృతి తండాలో విషాదం నింపింది. ఈ విషయం తెలుసుకున్న ఔరంగాబాద్ గంగానాయక్ తండా యూత్ అసోసియేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 3,100 ఆర్థిక సాయాన్ని మృతుడి కుమారులు రమేష్, గణేష్‌లకు అందజేశారు.



# పోలేపల్లి ఎల్లమ్మ జాతర పురస్కరించుకొని ఈనెల 12వ తేదీ నుండి ప్రారంభం

- పోలే పల్లి ఎల్లమ్మ దేవస్థానం జాతరకు వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారం కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం, పోలె పల్లి గ్రామం ఎల్లమ్మ జాతర నిర్వహిస్తున్నందున జిల్లా ఎస్ పి స్నేహ మెహర, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి ఆలయ ప్రాంగణ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తేదీ 12-2-2026నుండి పోలె పల్లి ఎల్లమ్మ జాతర ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలన్నారు. వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. జాతర నిర్వహణపై రోజువారీగా సమీక్షించుకుంటూ ముందుకు పోవాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, అవసరమైతే జనరేటర్ ను ఏర్పాటు చేసుకోవాలని,విద్యుత్ అధికారులకు సూచించారు. అంబులెన్సు లు,వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్లు, వైద్య సిబ్బంది భక్తులకు నిరంతరం సేవలందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. శానిటేషన్ విస్తృతంగా చేపట్టి బ్లీచింగ్ చేయించాలని, త్రాగునీరు క్లోరినేషన్ చేయించాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. భక్తుల కొరకు ఆర్టీసీ అధికారులు అదనంగా బస్సులను వేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలనీ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బారి కేడింగ్ చేపట్టాలన్నారు. ఆర్చి నుండి దేవాలయం వరకు రోడ్డు లేవలింగ్ పనులు చేపట్టాలని, జాతరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు త్రాగునీరు, మొబైల్ టై లెట్స్ ఏర్పాటు చేయుటకు ప్రణాళిక లు సిద్ధం చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలనీ, పోలీస్, రెవిన్యూ, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్, షిఫ్ట్ లవారీగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. జాతర నిర్వహిస్తున్న వారం రోజులుఆలయం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించాలని, ఆలయ ప్రాంగణమంతా లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

జిల్లా ఎస్పీ స్నేహ మెహర మాట్లాడుతూ అన్ని శాఖ ల సమన్వయము తో ముందు కెళ్లాలని, క్యూ లైన్ దగ్గర మహిళా పోలీస్ సిబ్బంది ని, పార్కింగ్ ప్లేస్ లో పోలీస్ సిబ్బంది ని ఏర్పాటు





చేస్తామన్నారు. ఎలాంటి అవాంచనీ య సంఘటన లు జరుగకుండా పూర్తి బందో బస్తూ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఎలమ్మ అమ్మ వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సమన్వయ సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, దేవాలయం ఇ ఓ రాజేందర్ రెడ్డి., చైర్మన్ వెంకటేష్, డి పి ఓ జయసుధ,ఆరోగ్య శాఖాధికారి స్వర్ణ కుమారి,ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ,సర్పంచ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# ఇది ఓరుగల్లు ఉత్సవం

ఓరుగల్లు శివతత్వాన్ని, ఆధ్యాత్మికతను, కళలను, సంస్కృతిని చాటి చెప్పడానికే ఈ ఉత్సవం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా శివరాత్రి-2026 ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం పోస్టర్ ను వరంగల్ లోని గాయత్రి గ్రాండ్ హోటల్ లో ఇండస్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ప్రముఖ యోగ సాధకులు జిల్లా ప్రభు చైతన్య , హిందువాహిని ఉమ్మడి జిల్లా నేతలు శ్రీ రామ్ ఉదయ్, హిందువాహిని రాష్ట్ర సంపర్క ప్రముఖ్ సూర్య ప్రకాష్ రెడ్డి ఆవిష్కరించడం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగే ఈసారి కూడా ఓరుగల్లు ఆధ్యాత్మికత, శివతత్వం, కళలు, సంస్కృతి ఉట్టిపడేలా శివరాత్రి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఇస్కాన్ స్వామీజీ రాధామనోహర్ దాస్ ప్రవచనం, పద్మశ్రీ కిన్నెర మిగిలయ్య కిన్నెర కళారూప ప్రదర్శన, ఆర్పీ పట్నాయక్, నల్గొండ గద్దర్, కాసర్ల శ్యామ్ స్వరాభిషేకం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. వివిధ రంగాల్లో విశేషమైన సేవలందిస్తున్న ప్రముఖులకు కాకతీయ పురస్కారాలు కూడా ప్రధానం చేయడం జరుగుతుంది.యోగా సాధకులు, జిల్లా ప్రభు చైతన్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో జెన్ జీ యువత వ్యసనాల వైపు మల్లుతున్న తరుణంలో ఆధ్యాత్మికత వైపు, సంస్కృతికి, కళల వైపు ఇండస్ ఫౌండేషన్, ఏనుగుల రాకేష్ రెడ్డి మళ్లిస్తున్న తీరు ఎంతో గొప్పదని అన్నారు. వీహెచ్పీ నేత శ్రీ రామ్ ఉదయ్ మాట్లాడుతూ గత ఆరేళ్లుగా దిగ్విజయంగా నడుస్తున్న ఈ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం కేవలం ఒక ఇండస్ ఫౌండేషన్ కార్యక్రమం లాగా కాకుండా ఒక కాకతీయుల ఉత్సవంగా, ఓరుగల్లు ప్రజల పండగగా, మినీ కుంభమేళా గా జరుగుతుంది.9మన ప్రాంత విశిష్ఠతను ఈ మహా



శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం జాతీయ స్థాయిలో ఇనుమడింపచేస్తుందని అన్నారు.ఈ నెల 15 హన్మకొండ, హయగ్రీవాచారి గ్రౌండ్స్ లో ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు నాగుర్ల కృష్ణమూర్తి, గడ్డం రఘు వంశీ, ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి పురుషోత్తం, కార్యక్రమ కన్వీనర్ కత్తుల అభిషేక్, కోఆర్డినేటర్ లు, సుకాంత్, దీపక్, అభిషేక్, అఖిల్ రెడ్డి, అమ్రీష్, బోడ విజయ్, చిర్ర సుమన్, గువ్వ రాజేష్, లక్ష్మణ్, పిన్నింటి విజయ్, గణేష్, రాజపోషాలు, రేవంత్, శివ, మనోజ్, దోమల నవీన్, ప్రవీణ్, అభిషేక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు 800 పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు

పోలింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు

హక్కును వినియోగించుకోవాలి

ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163

దీచీూా (144 సెక్షన్ అమలు)

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. ఐపీఎస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ పరిధిలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకు నెల,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు సిరిసిల్ల వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు , సిబ్బందికి ఎన్నికల విధులపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో రూట్ మొబైల్స్: 17 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), రిసర్వ్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు.ఎన్నికలు జరిగే







మున్సిపాలిటీలలో 163 దీచీూా (144 సెక్షన్) అమలులో ఉంటుందని,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి అదనపు ఎస్పీ చంద్రయ్య డిఎస్పీ నాగేంద్రచారి ఇన్స్పెక్టర్ లు ఆర్ఐ లు ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కేసారం గ్రామ కార్యదర్శి అకారణ బదిలీ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదు

- బదిలీ జరిగితే కేసారం రణరంగమే కలెక్టర్ కార్యాలయ ముట్టడి తప్పదు - గ్రామ ప్రజల తీవ్ర హెచ్చరిక

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మోమిన్ పేట్ మండలం కేసారం గ్రామపంచాయతీ కార్యదర్శి రవి ని అకారణంగా బదిలీ చేయనున్నారన్న ఊహాగానాలు గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీస్తున్నాయి. ఎటువంటి పరిపాలనా లోపాలు లేకుండా, నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శిని బదిలీ చేయాలన్న ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కేసారం గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.ఈ విషయమై గ్రామపంచాయతీ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య తీవ్ర స్థాయిలో స్పందిస్తూ, “కేసారం గ్రామ కార్యదర్శి రవి ని అకారణంగా బదిలీ చేస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. అవసరమైతే కేసారం గ్రామం రణరంగంగా మారుతుంది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించడానికైనా వెనుకాడం” అంటూ ఘాటైన హెచ్చరికలు జారీ చేశారు.రవి గ్రామానికి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి చేర్చడంలో కీలక పాత్ర పోషించారని సర్పంచ్ పేర్కొన్నారు. పారదర్శక పాలన, వేగవంతమైన సేవలు, అవినీతికి తావులేని పరిపాలనతో గ్రామ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న అధికారిని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఈ బదిలీ యత్నం వెనుక కుట్ర ఉందని ఆరోపించారు.ఇలాంటి నిజాయితీగల అధికారిని తొలగిస్తే గ్రామాభివృద్ధి నిలిచిపోతుందని, పథకాల అమలుకు తీవ్ర ఆటంకం




ఏర్పడుతుందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఏకగ్రీవంగా రవి బదిలీకి వ్యతిరేకంగా నిలిచారని తెలిపారు. ఈ బదిలీపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కేసారం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు, నిరసనలు, కలెక్టర్ కార్యాలయ ముట్టడి వంటి కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే దానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# విద్యుత్ శాఖ తో ప్రజా బాట

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విద్యుత్ శాఖ ప్రతిష్టాత్మకగా చేపట్టిన ‘ప్రజా బాట‘ కార్యక్రమం వినాయక్ నగర్ డివిజన్‌లోని శివ నగర్ లో విద్యుత్ అధికారులు నిర్వహించారు. ప్రతి వారం మంగళ, గురు, శనివారాల్లో జరిగే కార్యక్రమంలో భాగంగా మంగళవారం వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, బీజేపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి ల ఆహ్వానం మేరకు విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. విద్యుత్ శాఖ సీనియర్ ఇంజనీర్ (రాజు) ఉపేందర్ వినాయక్ నగర్ ప్రాంతానికి చేరుకుని, అధికారుల తో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను స్వయంగా తనిఖీ చేశారు. స్థానికులు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలు, వేలాడుతున్న వైర్లు, ఇతర సాంకేతిక సమస్యలను నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను గమనించిన సీనియర్ ఇంజనీర్, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక కాలనీ వాసులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్

**తాండూరు,ఫిబ్రవరి 10 నీలగిరి వార్త :**

ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. తాండూర్ మున్సిపల్ పరిది లో సేంట్ మర్క్స్ జూబ్లీ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణి ని పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి... పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని చెక్ చేశారు.పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.36 వార్డు లకు గాను 117 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారి గా వేరు చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు.బ్యాలెట్ పత్రాలు, బాక్స్ లు జాగ్రత్త గా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రి బ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డబల్ ఓటింగ్ జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజ నం కల్పించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.రూట్ల వారీగా బస్సు లు బయలుదేరే విధంగా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మంగీ లాల్,మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ తారసింగ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఇష్టానుసారంగా దోమల నివారణకు రసాయనాలు పిచికారి

- జి హెచ్ ఎం సి కి అధికారులు చర్యలు తీసుకోవాలి..

బీజేపీ నేత గణేష్ ముదిరాజ్

**మియాపూర్ నీలగిరి వార్త :**



ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను మంచిగా చేసుకోవడం కోసం మేమున్నామంటూ ముందుకు వస్తున్న కొందరు రాజకీయ నాయకులు దోమల నివారణకు రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. ఇన్నాళ్ళు ప్రజల బాగోగులు పట్టించుకొని అవకాశవాదులు ఇప్పుడు మేమేదో ఉద్ధరిస్తామనే భ్రమలో రోజుకో పార్టీ నాయకుడు వచ్చి మక్త మహబూబ్ పేట్ లో దోమల మందు పేరుతో పలు రకాల రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ప్రజల బాగోగులు చూడాల్సిన మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనీ ప్రశ్నించారు. బయటి వ్యక్తులు నకిలీ రసాయనాలు పిచికారి చేస్తుంటే నిరోధించాల్సిన అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. బయట వ్యక్తులు పిచికారి చేసే రసాయనాల వల్ల ప్రజలకు ఏవైనా రోగాలు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటే బాధ్యులు ఎవరని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రక రకాల రసాయనాలు పిచికారి చేస్తుంటే ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉందని, అధికారులు స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు చేయాల్సిన పనులు ప్రయివేట్ వ్యక్తులు చేస్తుంటే చూస్తుంటారా, అధికారులకు బాధ్యత లేదా అని, వీటిపై విచారణ జరపాలని ప్రజల తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పార్లమెంట్ కార్యక్రమం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి డివిజన్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సుభాష్ చంద్ర రెడ్డి వారి ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థునులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్పీకర్, ప్రధానమంత్రి, ప్రెసిడెంట్, మంత్రులు, పార్లమెంట్ సభ్యుల వేషాధారణలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని స్వయంగా వీక్షించి వారిని అభినందించారు.విద్యార్థులకు భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానం, చట్టాల రూపకల్పన, చర్చలు, ప్రభుత్వ పనితీరు గురించి ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించడమని, ఇది నిజమైన పార్లమెంట్ తరహాలో చర్చలు జరపడం, బిల్లులను ప్రవేశపెట్టడం, నాయకత్వ లక్షణాలు , సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందించడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పవన్ కుమార్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, సురభి కాలనీ ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగ రెడ్డి, వీరమణి, విజయ, శ్రీకాంత్, లక్ష్మి, ఉదయ కుమారి, సంధ్యారాణి, సూర్యప్రభ, ధన లక్ష్మి, శ్వేత, పద్మావతి, వీరేశం, కేశవ రెడ్డి, నర్సింలు, బస్వరాజ్, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.






# దేశవ్యాప్తంగా కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన చట్టాలను వెనక్కు తీసుకోవాలి

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మికుల చట్టాలు 44, చట్టాలు 29 చట్టాలు నాలుగు భాగాలుగా చెయ్యాలని నూతన జీవో తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందని సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, బి ఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఆధ్వర్యంలో సోమవారం నాడు బాలనగర్ సిపిఐ, సిపిఎం, ఎఐటియుసి, ఐఎన్ టియుసి, నాయకులు కార్మికులు బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించి ఈ సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక నాయకులు కోరడం జరిగింది.. ఈ సందర్భంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకు జరుగుతున్న జాతీయ సమ్మెలో ప్రతీ కార్మికుడు బాధ్యతగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మె కీలకమని తెలిపారు.. కార్మికవర్గం ఐక్యంగా ముందుకు సాగితేనే హక్కులు సాధ్యమవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీ, కార్పొరేషన్, ఎన్నికలలో బిసిలను గెలుపించుకోవాలి

జాతీయ బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం వెంకటేశం గౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త**



తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మున్సి పాలిటీ మరియు కార్పొరేషన్ ఎన్నికలలో జనరల్ బీసీ స్థానాల్లో నిలబడినటువంటి బీసీ బిడ్డలందరినీ గెలిపించుకొని రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ ఒకే తాటిపై ఉన్నారని చెప్పి రేపు జరగబోయే ఎన్నికలలో అత్యధిక వార్డులలో బీసీలను గెలిపించుకొని రాబోయే స్థానిక సంస్థల ( ఎంపీటీసీ జడ్పిటిసి , అత్యధిక ఎంపిపి,జడ్పి చైర్మన్ లను గెలిపించుకొని హైదరాబాద్ జిహెచ్ఎంసి 300 వార్డులలో కూడా అత్యధిక స్థానాలు బీసీలు గెలుచుకొని మేయర్ పీటలు దక్కించుకోని రాష్ట్రంలో బీసీలు అందరూ ఒకే తాటిపై ఉన్నారని జెండాలు, అజెండా లు పక్కన పెట్టి పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున గెలుపొంది మేమెంతో మాకంత అని చాటి చెప్పాలని మీడియా సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్ పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో కట్టెకోల గోపీనాథ్ గౌడ్, రామన్ వాస్తు, శ్రీను, పందుల రాజు నరసయ్య తదితర బీసీ నాయకులు పాలుగోన్నారు

# దయాకర్ రెడ్డిపై ఆరోపణలు అవాస్తవం

- బాధితురాలు మమత చైతన్య నగర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ వెల్లడి
- నిన్న వచ్చిన కొన్ని వార్త పత్రికలలో వార్తలు వాస్తవం కాదు
- పూర్తిగా వాస్తవాలు తెలుసుకొని వార్త రాయాలి . గ్రామ పెద్దలు బిచ్చప్ప

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

బీఆర్ఎస్ నాయకుడు దయాకర్ రెడ్డిపై వచ్చిన ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదని, తమను ఎవరూ నిర్బంధించలేదని ప్రమాదంలో గాయపడిన మమత ఆమె కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. బాధితులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.మంగళవారం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, తాము ఎప్పటిలాగే ముబారక్ పూర్ గ్రామంలో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు.నిర్బంధం అనేది అబద్ధం తమను ( ఎల్లప్ప మమత గోపి ) రహస్య ప్రదేశంలో బంధించారనే వార్తలను మమత తీవ్రంగా ఖండించారు. మమ్మల్ని ఎవరూ బంధించలేదు. చైతన్య నగర్ వెళ్తే అక్కడి వారు తమపై దాడి చేస్తారనే భయంతోనే మేము వెళ్లలేదు తప్ప, దయాకర్ రెడ్డి మమ్మల్ని బంధిచలేదు. అసలు మేము దయాకర్ రెడ్డి వద్ద పని చేయడం లేదు, వేరే వారి వద్ద కూలీ పనులకు వెళ్తున్నాం అని ఆమె వివరించారు. గంగమ్మ ఆరోపణలపై క్లారిటీగంగమ్మ చేసిన ఆరోపణల గురించి స్పందిస్తూ.. గంగమ్మ భర్త ఎల్లప్ప కూడా ప్రస్తుతం తమతోనే ఉన్నారని, వారంతా క్షేమంగానే ఉన్నారని తెలిపారు. గంగమ్మ తన భర్తతో గొడవపడి గ్రామానికి వెళ్లి, వ్యక్తిగత కారణాలతో ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసి ఉండవచ్చని వారు అభిప్రాయపడ్డారు. సర్పంచ్ వివరణ చైతన్య నగర్ గ్రామ సర్పంచ్ కూడా ఈ విషయంపై స్పందించారు. నిర్బంధంలో ఉన్నారన్న సమాచారంతో తాను స్వయంగా వచ్చి పరిశీలించానని, కానీ ఇక్కడ ఎవరినీ ఎవరూ బంధించలేదని ఆయన స్పష్టం చేశారు. కార్మికులు తమ ఇష్టప్రకారమే ఉంటూ, రోజువారీ పనులు చేసుకుంటున్నారని, అనవసరంగా ఈ విషయాన్ని వివాదం చేయవద్దని కోరారు. రాజకీయ కక్షలతోనే దయాకర్ రెడ్డిపై ఇలాంటి అట్రాసిటీ కేసు నమోదు చేయాలనడం సబ్బు కాదన్నారు. ఆమె చేసిన ఆరోపణలు అవాస్తవమని తెలిపారు.



# మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 10**

మునగాల:కోదాడపట్టణంలోని సీసీఆర్ విద్యా నిలయం పంపిణీ కేంద్రం నుంచి ఎన్నికల అధికారులు మంగళవారం పోలింగ్ సామాగ్రిని ఆయా కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 491 మంది సిబ్బంది పీఓ, ఏపీఓ, ఓపీఓ విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు.బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన బూతులకు చేరుకున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సుమారు 200 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామనివివరించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టణమంతా పోలీసుల పహారాలో ఉందని స్పష్టంచేశారు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.







# పురోహిత బ్రహ్మ అవార్డులను కొనసాగిస్తాం

- సంఘం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ శర్మ
- సంఘ భవనానికి ఒక లక్ష 116 రూపాయలు విరాళం అందించిన కుర్మేటి బిక్షపతి శర్మ

**దేవరకొండ నీలగిరి వార్త**

పురోహిత బ్రహ్మ అవార్డు గ్రహీత కుమ్మేటి బిక్షపతి శర్మ తన భార్య వసుంధరమ్మ జ్ఞాపకార్థం బ్రాహ్మణ సంఘ భవనానికి100116 రూపాయలను విరాళంగా అందించారు.దేవరకొండ నియోజకవర్గం రెండవసారి ఎన్నికైన కార్యవర్గ అత్యవసర సమావేశం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ శర్మ ఇంట్లో నిర్వహించడం జరిగింది . మొదటి సమావేశంలో అధ్యక్షులు రవి ప్రసాద్ శర్మ మాట్లాడుతూ మాపై విశ్వాసం ఉంచి మరొకసారి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పురోహిత బ్రహ్మ అవార్డు కార్యక్రమం కొనసాగిస్తామని నిర్ణయించిన వారికి వచ్చే సంవత్సరం మరొక ఆరుగురికి పురోహిత బ్రహ్మ అవార్డు ప్రధానం చేస్తామన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం ( తొలి అధ్యక్షులు )మాజీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ కుర్మేటి బిక్షపతి శర్మ వారి ధర్మపత్ని కీర్తిశేషులు కుర్మేటి వసుందరమ్మ జ్ఞాపకార్థం ప్రకటించిన 100116 సంఘం కోశాధికారి ఉప్పల



శ్రీనివాస్ శర్మ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి గంపా శశి కుమార్ మాట్లాడుతూ సంఘ భవనం త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఉపాధ్యక్షులు బుద్ధ సాయి విశ్వనాథ్ శర్మ మాట్లాడుతూ ఇతర బ్రాహ్మణ బంధువులు కూడా సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సత్యనారాయణ శర్మ ,కన్వీనర్ వంశీకృష్ణ శర్మ, కల్వకుర్తి అధ్యక్షులు చిరివెల్లి శ్రీనివాస్ శర్మ, ప్రభాకర్ శర్మ, నరసింహారి రావు మంత్రి ప్రహ్లాద రావు, కిరణ్ కుమార్, మల్లికార్జున్ సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ విద్యార్థులకు అవగాహన






**దేవరకొండ ఫిబ్రవరి 10**

పదవ తరగతి విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి పరీక్ష కేంద్రంలో భయాన్ని ఆందోళనను మానసిక ఒత్తిడిని వీడాలని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు.గిరిజన సంక్షేమ శాఖ దేవరకొండ డివిజన్లోని విద్యా సంస్థలు ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాల నందు విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎస్సి 2025 26 విద్యా సంవత్సరం పరీక్షలపై అవగాహన మోటివేషన్ తరగతులు ప్రభుత్వ వై టి సి పెంచికల్పహాడ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గిరిజన సహాయ అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల పై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ సెక్రెటరీ లకుమారపు మల్లయ్య మాట్లాడుతూ నేటి ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టులలో నిష్టాతులను తయారు చేస్తున్నారని భయం విడాలని తెలిపారు.ఆయా సబ్జెక్టులపై సబ్జెక్టు నిపుణులు విద్యార్థులకు మెలకువ లను నేర్పించారు. అదేవిధంగా ఇంపాక్ట్ ఆర్గనైజేషన్ పి రవికుమార్ కే సాయి కిరణ్ జి అంజి రెడ్డి లు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక రుగ్మత మేనేజ్మెంట్ పై పరీక్షలు పరీక్షలలో కలిగే ఫోబియా కెరీర్ గైడెన్స్ గోల్డ్ సెట్టింగ్ లపై పిల్లలకు నివృత్తి చేయడం జరిగింది. విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధిస్తామని తమ విజయలక్ష్మి వరకు వెనుతిరిగేది లేదని ఈ సందర్భంగా విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి, సెక్రటరీ లకుమారపు మల్లయ్య, ఏ సి ఎం ఓ స్పోర్ట్స్ ఆఫీసర్ ఆయా ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫోటో పరివార్ ఆఫ్ ఇండియా అవార్డును అందుకున్న సంగిశెట్టి జ్యోత్స్న

**దేవరకొండ నీలగిరి వార్త**

మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని పార్ట్ టైం గా తన భర్త కీర్తిశేషులు సంగిశెట్టి గిరిద్వారా నేర్చుకున్న వెడ్డింగ్ ఎడిటింగ్ తనను ఎంతో దూరం తీసుకెళ్లిందని దేవరకొండ పట్టణానికి చెందిన సంగిశెట్టి జోత్స్న అన్నారు. ఆమె గృహిణిగా ఎంసీఏ ఎంఎస్సీ బీఈడీ ఉన్నత చదువులు చదివింది. అయినప్పటికీ మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు మరింత ముందుకు వెళ్లాలంటే తనకు తానుగా సాధించాలనే పట్టుదలతో ముందుకు వెళుతూ నేషనల్ మీడియా మిక్సింగ్ ఎడిటింగ్ ఎడిట్ పాయింట్ నిర్వహించిన ఫోటో పరివార్ ఇండియా అవార్డు విభాగంలో మంగళవారం హైదరాబాదులో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేసే పనిలో అంకితభావం శ్రద్ధశక్తులు ఉన్నట్లయితే ఎవరినైనాఉన్నత శిఖరాల వైపు నడిపిస్తాయని తెలిపారు. తనకు అవార్డు అందించిన సంస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.




# ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి వ్యవసాయ కార్మిక సంఘం

## జిల్లాఅధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 10**

మునగాల:కోదాడ టౌన్ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక కర్షక రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె లో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు మంగళవారం సాయంత్రం స్థానిక సుందరయ్య భవనంలో ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు,ఈ సందర్భంగా ములకలపల్లి రాములు మాట్లాడుతూ, మోడీ తన నిరంకుష విధానాలతో కార్మిక చట్టాలు మార్చి పని గంటల పెంచి కార్మికులకు భద్రత లేని నాలు లేబర్ కోళు తెచ్చా రని ఆయన విమర్శించారు రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించక పోగా వ్యవసాయంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తున్నారని ఆయన విమర్శించారు పార్లమెంట్లో కనీసం మద్ద ధర చట్టం తేవాలని డిమాండ్ చేశారు, యూపీఏ వన్ ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్నటువంటి ఉపాధి చట్టాన్ని రద్దుచేసి జి రాం జీ పథకాన్ని తీసుకురాటం చాలా అన్యాయమని ఆయన అన్నారు మోడీ అనుసరిస్తున్న విధానాలను నివసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో భాగంగా కోదాడ పట్టణంలో జరిగే సమ్మెలో వేలాదిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు, ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమట్ల




వెంకటేశ్వరరావు,గీత కార్మిక సంఘం రాష్ట్రకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్రకమిటీసభ్యులు బెల్లం కొండ సత్యనారాయణ, సిఐటియు జిల్లా కమిటీసభ్యులు ఎం ముత్యాలు, డివైఎఫ్ఐ నాయకులు జిల్లేపల్లి నరసింహారావు, సిఐటియు నాయకులు దాసరి శ్రీను, కొరట్ల శ్రీను, రైతుసంఘంనాయకులు వీరాంజనేయులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడమున్సిపల్ ఎన్నికల్లో మద్యానికి, నోటికి, వజ్రా ఆయుధమైన ఓటును అమ్ముకోకండి

- సామాజికకార్యకర్త మాతంగి అంబేద్కర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 10**



మునగాల:కోదాడ:మద్యానికి,నోటుకి వజ్రా ఆయుధం అయినా ఓటు ని అమ్ముకోకండి : మాతంగి అంబేద్కర్ సామాజిక కార్యకర్త తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 7 కార్పొరేషన్,116 మున్సిపాలిటీ లలో రేపు జరగబోయే ఎన్నికలల్లో మద్యానికి బానిస కాకుండా ఓటర్లు అభివృద్ధికోసం పాటుపడే,కష్టపడే కౌన్సిలర్,కార్పొరేటర్ లను ఎన్నుకోవాలి,తమ ఓటు ని అమ్ముకోవటం అంటే అభివృద్ధికి ఆటంకం జరిగినట్టే తమ పరిసర ప్రాంతసమస్యలపై అవగహన ఉన్న అభ్యర్థి లను తమ ఓటు ద్వారా గెలిపించగలరు అని వారు కోరుకుంటూ మన ఓటు -మన అభివృద్ధి అనే నినాదం ఇవ్వటం జరిగినది,పట్టణఅభివృద్ధి అనేది మన ఓటు ద్వారా మాత్రమే జరగాలి, మన ఓటు ద్వారా ఎన్నిక జరిగి మన సమస్య -మన సమాధానం కోసం ఫోన్ ఎత్తి పరిష్కర దిశగా పని చేసే అభ్యర్థులను ఎన్నుకొని సామాజిక అంశాల పైన అవగహన ఉన్న అభ్యర్థులను ఎన్నుకొని పట్టణ,రాష్ట్ర,అభివృద్ధిలో పాల్గోనటానికి అవకాశం ఇవ్వాలని అదేవిధంగా మాతంగి అంబేద్కర్ మాట్లాడుతూ, మన పట్టణం అభివృద్ధి -మన ఓటు సమృద్ధి ఓటింగ్ శాతం పెరగాలి అని ప్రభుత్వం సెలవు దినం గా ప్రకటిస్తే దాన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది అశ్రద్ధగా,సోమరితానంగా ఇంటికి పరిమితం కాకుండా తమ ఓటును వినియోగించుకొని రాష్ట్ర అభివృద్ధి లో భాగస్వమ్యులు అవ్వాలి అని కోరుకుంటూఓటు వేయకుండా ఇంటికి పరిమితం అయినా వారికి మున్సిపాలిటీలోవాటర్,కరెంటు,పెన్షన్ కట్ చేసి,విద్య, వైద్య రంగాలలో కూడా ప్రభుత్వం అడ్మిషన్ ఇవ్వకుండా చేయాలి వారు ప్రభుత్వానికి వినవించికుంటున్నారు.

# ఎన్నికల్లో ఐదంచెల భద్రత

## - ఎస్పీ రాజేష్ చంద్ర - మున్సిపల్ ఎన్నికల్లో ఐదంచెల భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




మున్సిపల్ ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఐదంచెల భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఈ మేరకు మంగళవారం పోలీస్ సిబ్బందితో సమావేశమయ్యారు. నాలుగు మున్సిపాలిటీల్లో..ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పీ తెలిపారు. మొత్తం 92 వార్డుల పరిధిలోని 239 పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత కోసం 722 మంది పోలీసులతో ఐదంచెల బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వివరించారు. భద్రతా చర్యల్లో భాగంగా ముగ్గురు డీఎస్పీల పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 10 మంది సీఐల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 21 రూట్ మొబైల్ పార్టీలతో పాటు ఐదుగురు ఎస్ హెచ్‌వో పెట్రోలింగ్ బృందాలను నిరంతరం పర్యవేక్షణ కోసం రంగంలోకి దించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా జిల్లాలో గుర్తించిన 17 మంది క్రిటికల్, 8 మంది సెన్సిటివ్, 8 హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఎన్నికలు ముగిసేవరకు..ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇతర నిషేధిత వస్తువులను తీసుకురాకూడదని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై నిషేధం ఉంటుందని స్పష్టం చేశారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా, భయపడకుండా తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు పోలీసులకు సహకరించాలని కోరారు.

# ద్విచక్ర వాహనం పై తరలిస్తున్న గంజాయి పట్టివేత

**నీలగిరి వార్త ఫిబ్రవరి 10, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం మొండికుంట నుండి అశ్వాపురం మార్గం లో ద్విచక్ర వాహనం పై తరలిస్తున్న ఏడు కేజీల ఎండు గంజాయి ని మంగళవారం పట్టుకున్నారు..వివరాల్లోకి వెళ్తే... ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ ,ఈ ఎస్ కే.తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ ఐ.. సి హెచ్.శ్రీహరిరావు మరియు సిబ్బంది కలిసి మొండికుంట నుంచి అశ్వాపురం వెళ్ళే దారిలో ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి కే వీ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనం ను ఆపి తనిఖీ చేయగా దానిలో ఏడు కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని ా1) బడేటి వెంకటేష్ ా/ా క్రిష్ణ =/ా తెల్లబెల్లి (సూర్యాపేట జిల్లా),ా2) మోరుబోయిన గోపయ్య ా/ా నాగరాజు =/ా వెంగనాయకునిపాలెం(కృష్ణా జిల్లా) ాా లు ఒడిశా రాష్టం లోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడ్డారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని,ఒక ద్విచక్ర వాహనం ,ఒక సెల్ ఫోన్ మరియు ఇద్దరు ముద్దాయిలను ( వీటి మొత్తం విలువ రూ.4,60,000) మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది.. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ యం. ఎ.కరీం,కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, వీరబాబు లు పాల్గొన్నారు.



# ఈపీఎస్-95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ. 9,000 చెల్లించాలి

## టా ప్ర జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్

**కరీంనగర్,10 ఫిబ్రవరి నీలగిరి వార్త**

ఆల్ ఇండియా యునైటెడ్ యాక్షన్ కమిటీ ఆఫ్ ఈపీఎస్ పెన్షనర్స్ అసోసియేషన్స్ పిలుపు మేరకు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టా ప్ర) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ధర్నా నిర్వహించారు. పట్టణంలోని ఈపీఎఫ్ కార్యాలయం ముందు పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన తెలిపారు. అనంతరం ఈపీఎఫ్ కమిషనర్ మొహమ్మద్ పసి ఉద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు.

**పెన్షనర్ల ప్రధాన డిమాండ్లు:**

ధర్నాను ఉద్దేశించి టా ప్ర జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరల దృష్ట్యా ఈపీఎస్-95 పెన్షనర్లు అత్యంత దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కనీస పెన్షన్: పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ. 9,000లకు పెంచి, వెంటనే డీఏ (ణూా) విడుదల చేయాలి. గరిష్ట పెన్షన్: 2014లో తెచ్చిన పెన్షన్ వ్యతిరేక తీర్మానాన్ని రద్దు చేసి, అర్హులైన వారందరికీ గరిష్ట పెన్షన్ అందజేయాలి. లి వైద్యం & రవాణా: మానవతా దృక్పథంతో పెన్షనర్లకు ఉచిత వైద్యంతో పాటు రవాణా సౌకర్యం కల్పించాలి. లిప్రైవేటీకరణ నిలిపివేత: పెన్షన్ నిధులను ప్రైవేటీకరించే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి.

**విజయవంతమైన నిరసన:**

ఈ నిరసన కార్యక్రమంలో వివిధ పెన్షనర్ల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిధుల మళ్లింపును అరికట్టి, రిటైర్డ్ ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**




ఈ కార్యక్రమంలో టా ప్ర జిల్లా కోశాధికారి ఇరువంటి తిరుమలయ్య, ఉపాధ్యక్షులు పుల్లెల మల్లయ్య, నల్ల ప్రభాకర్ రెడ్డి, బీఎస్ఎన్ఎల్ పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి రాజమౌళి పాల్గొన్నారు. వీరితో పాటు ఈపీఎఫ్ బాధ్యులు ఏపీ జయరాజ్, ఆర్. గోపాల్ రావు, ఎం. కిష్టయ్య, టీ. పోచమ్మల్లు, ఏ. రకీత్, ఎం.ఎం.ఏ బేగ్, ఏ. మోహన్ రెడ్డి, ఎం. సుదర్శన చారి, ఎల్. బుచ్చయ్య, ఎండీ అబిద్ ఉస్మాన్, ఎండీ ఈ ప్రసాద్, హమీరుద్దీన్, ఎస్. అశోక్ రావు, వై. రాంరెడ్డి, బీ. మొగిలి, జే. లక్ష్మయ్య, ఐ. సుదర్శన్ చారి, ఓదెలు తదితరులు పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.

# జన్నారంలో 278వ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఏకాగ్రీవ ఎన్నిక

**జన్నారం 10 ఫిబ్రవరి నీలగిరి వార్త**

సేవాలాల్ 278 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జన్నారం మండలంలోని బంజారా సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నూతన ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లాకవత్ నందులాల్ (చింతగూడ), కార్యదర్శిగా భూక్య సదాశింగ్ (బంగారు తండా), ఉపాధ్యక్షులుగా బోడ రవి నాయక్ (బంగారు తండా), భూక్య సంతోష్ (రూప్ నాయక్ తండ) సంయుక్త కార్యదర్శిగా జరుపుల ధర్మ నాయక్,సాంస్కృతిక కార్యదర్శిగా లావుడియా రమేష్,కోశాధికారిగా నూనావత్ భగవాన్ దాస్,లను ఎన్నుకున్నారు. అదేవిధంగా సలహాదారులుగా లాకావత్ సక్రు నాయక్ (కవ్వాల్ )బోడ శంకర్( లోతర్రె)పవార్ దినేష్ (కొత్తపేట )భూక్యనిర్మల రవీందర్ (హాస్టల్ తండా), గుగ్లావత్ సంగీత రవీందర్ (తిమ్మాపూర్) గోగులావత్ శంకర్ (ఇంధన్ పల్లి ) అజ్మీర కళావతి నందు నాయక్ (జన్నారం )లాకావత్ తిరుపతి,మాలవత్ ప్రేమ్ సింగ్,రాథోడ్ క లీ రామ్, భూక్య గోపాల్,బాధావత్ సుధాకర్,బానా వత్ జగదీష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగాఎన్నికైన లాకావత నందు నాయక మాట్లాడుతూ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ అన్ని విధాల సహకరించాలని కోరారు. అదేవిధంగా సేవాలాల్ మందిరాలను ప్రతి గ్రామంలో నిర్మించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దీనికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించటానికి తాను ముందుంటానని తెలిపారు.



# కళ్ళకు గంతులు దేనికి కట్టుకున్నావు జయరాం- సర్పంచ్ భీమయ్య

**మంత్రాలయం, ఫిబ్రవరి 10 నీలగిరి వార్త**

మంత్రాలయం:వైఎస్సార్సీపీ హయాంలో మంత్రి గా పని చేసి పార్టీ ఫిరాయించిన గుమ్మనూరు జయరాం చంద్రబాబు నాయుడు మెప్పు కోసం విమర్శలు చేయడం సరికాదని మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రాయర దర్శిని హోటల్ లో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, మాజీ ఎంపీటీసీ వీరేష్,వార్డు సభ్యులు రామాంజనేయులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనం కోసం వచ్చిన మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ధృతారాష్ట్రుడి మాదిరి కళ్ళకుగంతలు కట్టుకున్నామని మాట్లాడటం సిగ్గు చేటనీ అన్నారు .మంత్రిగా ఉండి కోట్లు సంపాదించు కున్నది ఎవరు? కర్ణాటక మద్యం, పేకాట క్లబ్బులు, మట్కా నిర్వహించడం ఇవన్నీ చేసింది ఎవరు?తమరి అనుచరులా లేదా మీ సోదరులా ఎవరు?మరి ఆరోజు కూడా మీరు కళ్ళకు గంతలు కట్టుకున్నారా? జడ్పీటీసీ గా ఉన్న నిన్ను రెండు సార్లు ఏమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా చేసిన జగన్ కే వెన్నుపోటు పొడిచి,ఈరోజు



కళ్ళకు గంతలు కట్టుకున్నాం అంటు న్నావా.కళ్ళకు గంతులు కట్టుకున్నది అప్పుడు కాదు ఈ ప్రభుత్వం లో కట్టుకున్నావు, ఎందుకంటే కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను సమర్తిస్తూ,ప్రభుత్వం భక్తుల మనోభావాలు దెబ్బ తీసేవిదంగా ప్రవర్తిస్తుంటే ఇప్పుడు కళ్ళు మూసుకొని గత ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నావు.ఆది నీ విజ్ఞతకే వదిలేస్తున్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, కురువ మల్లికార్జున, శివ కుమార్, వీకేసి రఘు, అల్లింగప్ప, జిమ్మి, గాలెప్ప తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి పిఆర్సీ కమిషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలని, 29% ఐ.ఆర్. వెంటనే ప్రకటించాలని, ఉద్యోగుల పెన్షనర్ల బకాయిలు చెల్లింపు రూట్ మ్యాప్ ప్రకటించాలని, డిమాండ్ చేస్తూ తాళ్లపూడి మండల యూటీఎఫ్ శాఖ అధ్యక్షుడు బారనాల శంకర్ డిమాండ్ చేశారు. అన్నదేవరపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సి.పి.ఎస్.రద్దు చేయాలని, మె.మో.57 ప్రకారం 2004 సంవత్సరానికి ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు, మెడికల్ బిల్లుల సమస్యలు వెంటనే పరిష్కరించాలనే పలు డిమాండ్లు రానున్న బడ్జెట్ సమావేశాల్లో పై సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ ఉద్యమాన్ని చేపట్టామన్నారు. మండలంలో హైస్కూలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులంతా ఈ పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని, మండల శాఖ దీనికి పూర్తిస్థాయిలో ఉద్యమ రీతిలో ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళు తున్నామని ఆయన చెప్పారు. తమ తమ సంతకాలు చేసి ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ద్వారా సమస్యలను నినాదాలు చేసి, నివేదించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన



కార్యదర్శి టి. క్రాంతికుమార్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబెర్ ఎమ్. రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎమ్. పుల్లారావు, కార్యదర్శులు, కె. శ్రీను, సిహెచ్ ప్రసాద్, కె మహాలక్ష్మయ్య పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రాంతాల్లో నేడు సెలవు

### ఓటు హక్కు వినయోగించుకునే వెసులుబాటు

### ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు వర్తింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి10 నీలగిరి వార్త**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం పోలింగ్ రోజును సెలవుగా ప్రకటించింది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు సెలవు వర్తించనుంది. అంతేకాకుండా, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు ఈ సెలవు వర్తించనుంది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మాత్రమే ఈ సెలవు వర్తించనుంది. తెలంగాణ వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 12,930 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,301 బాలెట్ బాక్సులను ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. రేపు (ఫిబ్రవరి 11) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 13న ఫలితాలను ప్రకటించనున్నారు. పోలింగ్ కోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

# లయన్స్ రీజినల్ మీట్ విజయవంతానికి అందరూ కృషి చేయాలి- వంక రవీంద్రనాథ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు లయన్స్ రిజినల్ చైర్మన్ లయన్ గౌరీ రావు ఆధ్వర్యంలో మార్చి 24వ తేదీన జరగనున్న రీజియన్ మీట్ కార్యక్రమం మనందరం కలిసి దిగ్విజయంగా విజయ వంతం చెయ్యాలని ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం తణుకు లో జరిగిన మొదటి సన్నాహక సమావేశానికి అధ్యక్షత వహించిన వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు సాయం అందించాలంటే రీజన్ చైర్పర్సన్ తో పాటు క్లబ్ సభ్యులు కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు మార్చి 24వ తేదీన లబ్ధిదారులకు వివిధ రకాలైన వస్తువులు సహాయం చేయవచ్చని అవి వారి కుటుంబ పోషణకు ఉపయో గపడే విధంగా ఉండాలని అటువంటి లబ్ధిదారులను క్లబ్బుల ప్రెసిడెంట్ ఇతర సభ్యులు గుర్తించాలన్నారు. ఈ సంద ర్భంగా రీజన్ చైర్పర్సన్ అల్లూరి గౌరీరావు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులను



గుర్తించి వారిని తన ఆధ్వర్యంలో జరిగే రీజనల్ మేటుకు తప్పనిసరిగా తీసుకురా వాలని లబ్ధిదారులకు మాత్రమే వారికి ఇవ్వదలచిన వస్తువులు స్వయంగా అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రీజియన్ లోని క్లబ్ ప్రెసిడెంట్స్, సెక్రటరీస్, ట్రెజరర్ లు, ఇమ్మీడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్స్ ,పూర్వ గవర్నరలు, గాట్ సభ్యులు, జోన్ చైర్మన్స్, డిస్ట్రిక్ కాబినెట్ మెంబర్స్, పూర్వ రీజియన్ మరియు కాబినెట్ సభ్యులు పాల్గొన్నారు.

# గంగపుత్రులు సామాజికంగా రాజకీయంగా ఎదగాలి

- ముషీరాబాద్ ఎం ఎల్ ఏ ముఠా గోపాల్ - ఘనంగా ప్రదేశ్ గంగపుత్ర సంఘం 2026 డైరీ ఆవిష్కరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గంగపుత్రులు సామాజికంగా రాజకీయంగా, ఆర్థికంగా, ఎదగాలని అప్పుడే హక్కులు సాధించుకుంటారని ముషీరాబాద్ ఎం ఎల్ ఏ ముఠా గోపాల్ అన్నారు. నగరంలోని ములుగు రోడ్ లోని గంగా గార్డెన్ లో తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర ( బెస్త) సంఘం వరంగల్ జిల్లా 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పాక ఓంప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎం ఎల్ ఏ ముఠా గోపాల్ మాట్లాడుతూ గంగపుత్రులు తమ వృత్తిని ( చేపలు పట్టడం, అమ్మడం ) కాపాడుకుంటూ ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను గంగపుత్రులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.గంగపుత్ర మహిళలు సైతం వృత్తి ని దైవంగా భావించి ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను పొంది అభివృద్ధి చెందాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి మాట్లాడుతూ ముదిరాజులకు మంద బలం ఉండవచ్చు కానీ, గంగపుత్రులకు బుద్ధిబలం ఉందన్నారు. గంగపుత్రులను బి సి ఏ నుండి ఎస్ టి జాబితాలోకి మార్చేందుకు తాము కృషి చేస్తున్నామని ఇందుకు జిల్లా సంఘాలను కలుపుకుని ముందుకు వెళ్తున్నామని అన్నారు. వరంగల్ జిల్లా గంగపుత్ర సంఘం గత 26 సంవత్సరాలనుండి డైరీ తీయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సనత్, జిల్లా ప్రధాన



కార్యదర్శి పాక వెంకటేశ్వర్లు, డైరీ కన్వీనర్ పద్మ మహిపాల్,రాష్ట్ర యువజన అధ్యక్షులు అంబటి మల్లయ్య సుధాకర్, గోపు సుధాకర్,తత్తరి లక్ష్మణ్, గుంటి కొమురెల్లి దగ్గుల శంకర్, చెరుకు సత్యనారాయణ,కమిటీ నాయకులు, గంగపుత్ర సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.

## అపరమేధావి డా. గుగ్గిళ్ల దివ్యమూర్తికి బోదులబండ సర్పంచ్ కట్టెకోల నాగార్జునగౌడ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదుల బండ గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున గౌడ్ చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సన్మానం సర్పంచ్ స్వగృహం నాగార్జున గౌడ్ గృహంలో జరిగింది.డాక్టర్ దివ్యమూర్తి ప్రతిభను చూసి ఈ సన్మానం చేసినట్లు సర్పంచ్ కట్టెకోల నాగార్జున గౌడ్ తెలిపారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 118 వేదికల మీద సన్మానం జరిగిందని దివ్యమూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త బూర సైదారావు గౌడ్, బూరస్వరూప గౌడ్, బోదుల బండ గ్రామ పెద్దలు కట్టెకోల చిన్ని కృష్ణయ్య , మాజీ పిఏసిఎస్ చైర్మన్ అనంతు కాశయ్య, వార్డ్ మెంబర్ చింతలపాటి భాస్కర్, కట్టెకోల వెంకటాద్రి, చింతలపాటి నరేష్, గుండు మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు శ్రీరామం జయలక్ష్మి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 10:**



స్థానిక గుట్టల బజార్ లోని కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణ రామ మందిరంలో ఈ నెల 11న బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీరామం జయలక్ష్మి సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరాముల జగదీశ్వర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత ప్రముఖ స్త్రీ స్వర గాయకులు డాక్టర్ దీక్షిత్ సుబ్రహ్మణ్యంచే అన్నమయ్య కీర్తనలు, శ్రీరాముల జగదీశ్వర రావుచే భక్త రామదాసు కీర్తనలు, చిరంజీవి శ్రీరాముల ధీయాన్ని నృత్య ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి బి.రాజ గోపాల్, కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ ఛైర్మన్ మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, ఆరాధ్య ఎమర్జెన్సీ హాస్పిటల్ ఎమ్ డి డాక్టర్ ఎం.కోటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త దేవత రాజారావు హాజరు కానున్నట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్ట్స్ కళాశాలలో ప్లాంటేషన్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్‌ను శుభ్రమైనది, హరితమయమైన నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కాకతీయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో 8 తెలంగాణ గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ డి.వి. సంతోష్ మెహర్ నాయకత్వం వహించారు. వివిధ కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. జగన్నాథ స్వామి, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై క్యాడెట్ల సేవాభావాన్ని ప్రశంసించారు. మొక్కల నాటకం ప్రత్యేక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా రోజువారీ జీవితంలో భాగంగా మారాలని కమాండింగ్ ఆఫీసర్ విద్యార్థులకు సూచించారు. వివిధ కళాశాలలకు చెందిన అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్లు, కేర్‌టేకర్ ఆఫీసర్లు, కళాశాల సీటీఓ శ్రీమతి నహీదా పర్వీన్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం సమాజ శ్రేయస్సు కోసం ఎన్‌సీసీ చేస్తున్న నిరంతర కృషిని ప్రతిబింబించింది.




## గ్రానైట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా తుంబూరి జన్మదిన వేడుకలు అనాధాశ్రమాలలో పండ్లు బియ్యం పంపిణీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 10:**

ఖమ్మం గ్రానైట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని పలు అనాధాశ్రమాలలో యూనియన్ గౌరవ అధ్యక్షులు కిషన్ నాయకత్వంలో బియ్యం పండ్లు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ తమ సంఘానికి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నివేళలా సహకరించారని అన్నారు తమకు ఏ సమస్య వచ్చినా వారి దగ్గరికి వెళ్లి వివరించినప్పుడు పరిష్కారం చూపి మాకు అండదండగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు నరేంద్ర, వెంపటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పాషా, భద్రం, గిరి, సెక్రటరీ జానీ, ట్రెజరర్ సైదులు, రామ్మూర్తి, జాయింట్ సెక్రెటరీ నరసింహారావు, హనుమంతు, ఈసీ మెంబర్స్ దిలీప్, వడ్లకొండ శీను, శ్రీకాంత్, ఫయాజ్, వెంకటేష్, అలిమ్, అంజి , నవీన్, అన్వర్ పాషా, రమేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు



## అన్నపురెడ్డిపల్లి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ్ మహోత్సవనికి

- అన్నపురెడ్డిపల్లి మండల యువజన అధ్యక్షుడు వేముల నరేష్ కీ ఆహ్వాన పత్రిక

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 10 నీలగిరి వార్త న్యూస్:-**

అన్నపురెడ్డిపల్లి లోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం లో ఈనెల 14 నుండి 16 వరకు జరిగే జాతర మహోత్సవానికి మండల యువజన అధ్యక్షుడు వేముల నరేష్ కీ ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు,మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి రమణ, పాలకమండలి సభ్యులు బుజ్జ పూర్ణచంద్రరావు, రుంజ బుచ్చమ్మ, మాయర కృష్ణయ్య, కేసరి కృష్ణయ్య, బోయినపల్లి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం గురించి వేముల నరేష్ మాట్లాడుతూ జాతర మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో సాంప్రదాయపద్ధంగా ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఆలయ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు, జాతర నిర్వహణకు అవసరమైన అన్ని సహాయ సహకారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు.......



# ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాలలో కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో మహిళ నాయకురాలు పసుపులేటి శ్రీలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి వీరభద్రం, జెర్రిపోతుల సత్యనారాయణ, యం. వెంకన్న పసుపులేట్ ఉపేందర్, సుఖాన్, కాసాని సతీష్ దోసపాటి శేఖర్, కడియాల నరేష్... పాకనాటి కన్నారెడ్డి, మందడి నాగశ్రీను, ఉల్టేజి ప్రభడాను. మేకల "అర్జున్ మాజీ వేణు గోపాల స్వామి చైర్మన్ కురాకుల నాగేశ్వరరావు, 9వ వార్డు సామల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు...



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీల సాధన కోసం ఉద్యమం తప్పదు

- టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల సాధన కోసం ఉద్యమం తప్పదని తెలంగాణ జన సమితి జిల్లా ఇంచార్జీ గోపగాని శంకర్రావు కోరారు. కోదండరామ్ పర్యటన ను విజయవంతం చేయాలని కోరుతూ మండలం లో మంగళవారం వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపాడు. అందులో భాగంగానే ఈ నెల 12న నేలకొండపల్లి లో పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం కు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం కు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్ పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కావునా సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరరావు, తీగ రాములు తదితరులు పాల్గొన్నారు...



## బిజెపి ఆత్మహత్యను రాజకీయం చేయొద్దు - రాజనాల శ్రీహరి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నేడు బిజెపి మక్తల్ అభ్యర్థి మహదేవ్ ఆత్మహత్యను ఎవరు బాధ్యులు రాజనాల శ్రీవారు అన్నారు దీని దృష్టిలో పెట్టుకొని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్థానిక నాయకురాలు ఎంపి డీకే అరుణ రాజకీయ కోణంలో దుర్ప్రార్షారం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఏమీ లేనట్టుగా కిషన్ రెడ్డి పార్లమెంటులో లేవనెత్తిన ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని ఆ మాటను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాను అన్నారు దీనికి టిఆర్ఎస్ బిజెపి పార్టీలే బాధ్యత వహించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు.



## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి & జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రేపు బుధవారం (11వ తేదీ) జరగనున్న పోలింగ్ రోజున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, దుకాణాలు, కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములుగా ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## పోతంగల్  మండల కేంద్రములో బస్టాండు వద్ద  పోచారం శ్రీనివాస్ రెడ్డి 77వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

**కోటగిరి,/ పోతంగల్, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి ,పోతంగల్ మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద బాన్స్వాడ శాసనసభ్యులు, మాజీ స్పీకర్ , ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులు  పోచారం శ్రీనివాస్ రెడ్డి 77 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు కేకును కట్ చేసి నాయకులందరూ కలిసి ఒకరినొకరు తినిపించుకుని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో . మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, అన్ని గ్రామాల సర్పంచ్లు,ఉప సర్పంచ్లు,వాడ్ మెంబర్లు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు  తదితరులు పాల్గొన్నారు.



## బాన్సువాడ పట్టణంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి 77వ పుట్టినరోజు తన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు

**కోటగిరి, ఫిబ్రవరి 11, నీలగిరి వార్త ప్రతినిధి.**

తన 77 వ పుట్టిన రోజు సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని నివాసంలో కుటుంబ సభ్యులు మరియు బాన్సువాడ పట్టణ నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి  మొదటగా పోచారం గారి సతీమణి శ్రీమతి పుష్ప గారు పోచారం గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పోచారం గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన సోదరుడు పోచారం శంభు రెడ్డి గారు,రాష్ట్ర అగ్రోస్ శ్రీ కాసుల బాలరాజు గారు, కుమారులు మాజీ డిసిసిబి చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి, బాన్సువాడ పట్టణ నాయకులు, అభిమానులు. తదితరులు పాల్గొన్నారు.



## సమన్వయంతో భక్తులకు సాఫీగా దర్శనం చేయించాలి

వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఉన్నతాధికారుల పరిశీలన

అధికారులు సమన్వయంతో భక్తులకు సాఫీగా దర్శనం చేయించాలని వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఐపీఎస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్  మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, భక్తుల ఎంట్రీఎగ్జిట్ మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు తదితర అంశాలను వారు పరిశీలించి, జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా  ఉండాలని అధికారులకు సూచించారు ప్రధానంగా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు పరిశీలనలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, ఈఈ రాజేష్, ఆర్అండ్‌బీ డీఈ శాంతయ్య, డీఈ మైపాల్ రెడ్డి, ఆలయ ఇంచార్జ్ చానా స్థానాచార్యులు, నమిలికొండ ఉమేష్ శర్మ, పోలీస్ అధికారులు, ఆలయ ఉద్యోగులు అర్చకులు పాల్గొన్నారు.







# బాన్సువాడ నియోజకవర్గ అభి వృద్దే తన లక్ష్యం

- 77వ జన్మదిన సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్ గ అభివృద్ధి లక్ష్యం.
- ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న పోచారం.
- తెలంగాణ రాష్ట్రంలోనే బాన్సువాడ ఆదర్శం.
- 11 వేల డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు.
- ప్రజల్లో మమేకమవ్వడమే ఆయనకు మహా పిచ్చి.
- సర్వంచ్ ఎన్నికల్లోను ప్రత్యేక ముద్ర.
- నేడు మహానేత పోచారం జన్మదిన వేడుకలు.

**బాన్సువాడ, ఫిబ్రవరి 11, నీలగిరి వార్త ప్రతినిధి**



బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలదరిన చేర్చడమే తన లక్ష్యంగా ప్రతినిత్యం కృషి చేస్తూ ఎమ్మెల్యే, వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే బాన్సువాడ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దిన ఘనత ఆ మహానేతకే దక్కింది. ఎమ్మెల్యేలకు, ఎంపీలకు మరియు ప్రజా ప్రతినిధులకు ప్రజాక్షేత్రంలో తిరిగేందుకు ఇబ్బందిగా భావిస్తారు. కానీ పోచారం మాత్రం ప్రతినిత్యం ప్రజల్లో మమేకమైతేనే సంతృప్తిని చెందుతారు. అభివృద్ధి విషయంలో ఏనాడు రాజీ పడకుండా పోరాటం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికే బాన్సువాడ నియోజకవర్గానికి ఏడు సార్లు ప్రాతినిధ్యం వహిస్తూ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎదురు, తిరుగులేని నాయకునిగా పేరు ప్రఖ్యాతలు గడించారు. గత తెలుగుదేశం, టిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలలోను పోచారం తన ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. ఏనాడు డబ్బు సంపాదన పై ఆయన కన్ను వేయలేదు. ఆయన రాజకీయ జీవిత చరిత్రలో ఎన్నో ఉన్నతమైన అవకాశాలు ఆయన దరి చేరాయి. తన రాజకీయ జీవిత చరిత్రలో మచ్చలేని నాయకుడిగా, ప్రతినిత్యం ప్రజా సమస్యలు తన సమస్యగా భావిస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ తనదైన ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. గత నెల రోజుల క్రితం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లోను నియోజకవర్గంలో పోచారం కుటుంబం తమ సత్తాను చాటుకున్నారు. పోచారం మద్దతిచ్చిన మద్దతుదారులదే నియో జకవర్గంలో హవా కొనసాగిందని చెప్పుకోవచ్చు. ప్రతినిత్యం రైతుల గురించి ప్రత్యేకంగా ఆలోచన చేస్తూ ఉంటారు. రైతన్నలకు సాగునీరు అందించడమే తన పరమావధిగా భావిస్తూ ఉంటారు. పంటల సాగుకు నీరు అందించడంతోపాటు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసే విధానము, పండిన పంటలకు రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు సకాలంలో డబ్బులు చెల్లించడంలో పోచారం కృషిని రైతులు ఎన్నటికీ మరువలేరు. సాగునీటి విషయంలో ప్రతి నిమిషం ఆలోచన చేస్తూనే ఉంటారు. పంటల సాగులోను తెలంగాణ రాష్ట్రంలోనే బాన్సువాడ నియోజకవర్గం ప్రత్యేక స్థానం పోచారం కల్పించారు. ముందస్తు పంటలను సాగు చేయడం రాష్ట్రంలోనే ముందస్తుగా పంటలు చేతికి అందడం ఇటువంటి విషయాల్లో ఈ ప్రాంత రైతాంగం గర్వంగా భావిస్తుంది. రైతుల సమస్యలు పరిష్కరించడంలో అందవేసిన చేయి. నియోజకవర్గంలోని పేద ప్రజలకు ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలను అందించడంలోనూ తెలంగాణ రాష్ట్రంలోనే ముందంజలో నిలిపారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టిచ్చేందుకు ఆనాడు రూపకల్పన చేశారు. ఆనాటి ప్రభుత్వం పేదలకు ఇల్లు కట్టి ఇవ్వడం మంచి లక్ష్యమే అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో అమలులో మాత్రం సాధ్యం కాలేదు. అటువంటి కష్టతరమైనటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాల్లో సైతం పోచారం 11వేల ఇళ్లను మంజూరు చేయించడంతోపాటు ఇళ్ల నిర్మాణాలను చేపట్టేందుకు ఎంతో కృషి చేశారు. ఆనాటి ఇళ్ళ నిర్మాణ లబ్ధిదారులకు నేటికీ బిల్లుల చెల్లింపు పై కసరత్ చేస్తూనే ఉన్నారు. విద్యాభివృద్ధి విషయంలో, పేద ప్రజలకు వైద్యం అందించే విషయంలో ఆయన చేసిన కృషిని ఈ నియోజకవర్గ ప్రజలు ఎన్నటికీ మరువలేరు. గత ప్రభుత్వం పేదలకు మూడు ఎకరాల సాగు భూమిని అందించే పథకాన్ని అమలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అట్టి పథకాన్ని సైతం బాన్సువాడ నియోజకవర్గం లోనే పేద ప్రజలకు సాగుభూములను అందించిన ఘనత పోచారం కు మాత్రమే దక్కింది. ఆయన చేసిన అభివృద్ధి ఎంత చెప్పుకున్నా ముగింపు అంటూ ఉండదు. రోడ్ల నిర్మాణాల విషయంలోనూ నియోజకవర్గంలోని 80% రోడ్లకు మహర్దశ లభించింది. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం విషయంలో ఆయన చేసిన కృషిని గ్రామీణ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరవకుండా రుణపడి ఉండాల్సి ఉంటుంది. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బడి, వివిధ మతాలకు చెందిన దేవాలయ నిర్మాణాలను పెద్ద ఎత్తున పూర్తి చేశారు. గ్రామాల్లో కులాల వారీగా కమిటీహాలను ఏర్పాటు చేసిన నియోజకవర్గం బాన్సువాడ మాత్రమే అని చెప్పుకోవచ్చు. ప్రజా సౌలభ్యం కోసం నియోజకవర్గంలో గతంలో నాలుగు మండలాలు ఉంటే నేడు 9 మండలాలను ఏర్పాటు చేయడం ఎంతో గర్వంగా ప్రజలు భావిస్తున్నారు. నియోజకవర్గంలో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటులోనూ ఆయన చేసిన కృషిని ప్రజలు ఎన్నటికీ మరువలేరు. బాన్సువాడ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా రూపుదిద్ది బాన్సువాడను సుందరీ కరించారు. బాన్సువాడ నేడు అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రంలోనే ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. బీర్కూర్, వర్ని, చందూర్, మోస్రా మరియు బాన్సువాడ పట్టణాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా డివైడర్లను ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో చిన్న చిన్న గ్రామాలు సైతం పట్టణాలకు దీటుగా వెలుగులు చిమ్ముతున్నాయి. పోతంగల్ ప్రాంతాన్ని నూతన మండలం గా ఏర్పాటు చేయడంతో పాటు మండలం పరిధిలోని పీఎస్ఆర్ నగర్ లో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. అట్టి పనులకు ఇప్పటికే భూమి పూజ సైతం జరిపించి లాంచనంగా పనులను ప్రారంభింప చేశారు.

### ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మింప చేయడమే తన లక్ష్యం

బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మింప చేయడమే తన లక్ష్యంగా భావిస్తూ, తన నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలెవ్వరు ఉండకూడదని ప్రతినిత్యం శబదం చేస్తూ పేదలకు ఇళ్ళను మంజూరు చేస్తున్నారు. గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల్లో ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసినప్పటికీ రాష్ట్రంలో ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చలేకపోయారు. అటువంటి క్లిష్టతరమైనటువంటి పథకాలను సైతం బాన్సువాడ నియోజకవర్గం లో విజయవంతం చేసి ఆయన తన సత్తాను చాటుకున్నారు. ప్రభుత్వం ఆనాడు ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఆనాటి ప్రభుత్వం పేదలకు ఇళ్లను తామే నిర్మింప చేసి అందిస్తామని ప్రగల్బాలు పలికింది. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాల్లో మొదట్లో కాంట్రాక్టర్లు ముందుకు వచ్చినప్పటికీ నిర్మించిన కాంట్రాక్టర్లకు నష్టాలు చవిచూశాయి. నష్టాల పాలు కావడంతో ఇల్లు నిర్మించేందుకు కాంట్రాక్టర్లు నిరాకరించారు. బాన్స్వాడ నియోజకవర్గంలో మాత్రం పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇళ్ల నిర్మాణాలను చేపట్టి తీరాల్సిందేనని తమ అనుచర గణానికి హుకుం జారీ చేశారు. ఆయన మాటే వేదవాక్కుగా భావించే కార్యకర్తలు ముందుకు వచ్చి బాన్సువాడ నియోజకవర్గం లో సుమారు 5 వేల ఇళ్ళను నిర్మింప చేశారు. ఆనాడు నిర్మించిన ఇళ్లను పేద ప్రజలకు అందించారు. కాంట్రాక్టర్లు నిరాకరించినప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాల పథకాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన భుజస్కందాలపై వేసుకొని మోశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఒకే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణాలను చేపట్టాల్సిన ఉన్నప్పటికీ, నిబంధనలు పక్కనపెట్టి ఇళ్ల నిర్మాణాలను చేపట్టి తీరారు. తాము చేసే పనిలో నిజాయితీ, పారదర్శకత ఉన్నంతకాలం ఎటువంటి నిబంధనలు తమకు ఎటువంటి ఇబ్బందులు రావని ఇళ్ల నిర్మాణాల్లో పోచారం నిరూపించారు. లబ్ధిదారులు ముందుకు వస్తే తమ సొంత స్థలాల్లో ఇల్లు నిర్మించుకునే వీలు కల్పించారు. సొంత స్థలాల్లో లబ్ధిదారులే స్వతగా ఇల్లు నిర్మించుకునే వీలు కల్పించడంతో ఎంతోమంది ఇల్లు లేని పేదలు ముందుకు వచ్చి సుమారు 6000 ఇళ్లను మంజూరు చేయించి లబ్ధిదారుల ఇళ్లను నిర్మింప చేశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టే దశలోనే రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు రావడం, సాధారణ ఎన్నికల్లో గత కెసిఆర్ ప్రభుత్వం కుప్పకూలింది. బాన్సువాడ నియోజకవర్గంలో మాత్రం టిఆర్ఎస్ పార్టీ చెందిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు పట్టం కట్టారు. బాన్సువాడ ప్రజలు మాత్రం పార్టీలను సైతం లెక్కచేయకుండా పోచారం ఏ పార్టీలో ఉన్న తమ ఓటు పోచారానికే అన్న చందంగా ఎన్నికల్లో మెదులుకుంటారు. శాసనసభ ఎన్నికల్లో గత ప్రభుత్వం కుప్పకూలడం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార పీఠాన్ని చేజిక్కించుకుంది. బాన్సువాడ నియోజకవర్గం లో పేదల ఇళ్ల నిర్మాణాలు చేపట్టుకున్నప్పటికీ బిల్లులు పెద్ద ఎత్తున రావాల్సి ఉన్నాయి. పోచారం లాంటి అపార అనుభవం ఉన్న మహా శక్తి యుక్తులు కలిగిన నేతను కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా మరల్చుకుని ప్రభుత్వానికి సూచనలు సలహాలు అందించాలని కోరడం జరిగింది. బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడకుండా అభివృద్ధిలో మళ్ళీ పరుగులు పెట్టాలన్న ఉద్దేశంతో పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి మరియు ప్రభుత్వ పెద్దలను ఆశ్రయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డికి అభివృద్ధి విషయంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వచ్చిన అవకాశాన్ని చేజార్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతిస్తూ తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న తపనతో రాజకీయాల్లో ఆనాడు పావులు కదిపారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాల్లో బాన్సువాడ నియోజకవర్గం ముందంజలో నిలిపే విధంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రతినిత్యం నేటికీ కృషి చేస్తూనే ఉన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్య కృషివలుగా ఉమ్మడి రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు సంపాదించారు. ఆనాటి ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్మీ పుత్రుడుగా అభివర్ణించి పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు.అటువంటి మహోన్నత వ్యక్తిపై రాజకీయ బురద జల్లుతూ కొంతమంది కొన్ని పార్టీల నాయకులు పబ్బం గడుకోవాలని ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. ఎవరేమనుకున్నా , ఎవరెన్ని ఆరోపణ చేసిన తాను మాత్రం వెనకడుగు వేసేది లేదంటూ నియోజకవర్గ అభివృద్ధిని మాత్రం పరుగులు పెట్టిస్తున్నారు. కార్యకర్తలకు సైతం ఏ ఆపద వచ్చిన పోచారం కుటుంబ సభ్యులు తామున్నామంటూ అభయం అందిస్తూ ఉన్నారు. పోచారం తనయుడు భాస్కర్ రెడ్డి భవిష్యత్ రాజకీయ రథసారధిగా బాన్సువాడ నియోజకవర్గం లో తండ్రికి తగ్గ తనయుడుగా బాటలు వేస్తున్నారు. ఆయన ధైర్య సాహసాలతో, తనను నమ్మిన వారికి ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ కార్యకర్తలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

### మహానేత 77వ జన్మదిన వేడుకలు

ప్రతినిత్యం ప్రజల కోసం తపన పడే తమ నాయకుని జన్మదిన వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకునేందుకు కార్యకర్తలు రూపకల్పన చేసుకున్నారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి పార్టీలకు అతీతంగా, పక్షపాత వైఖరి లేకుండా ప్రభుత్వ పథకాలను అందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ పేదలకు అండదండలు అందిస్తున్నారు. తన రాజకీయ జీవితంలో ఏనాడు డబ్బు కోసం పోచారం పాకులాడలేదు. డబ్బే పరమావధిగా భావిస్తే ఆయన ఏనాడో కోట్లకు పడగలెత్తేవారు. 77 ఏళ్ల ప్రాయంలో సైతం పదహారేళ్ళ కుర్రాడిలాగా పరుగులు పెడుతూ కార్యకర్తలను పరిగెత్తిస్తూ ఉంటారు. నిత్య జీవితం ప్రజాసేవకే అంకితం . కార్యకర్తల వ్యక్తిగత లబ్దికన్నా గ్రామాల అభివృద్ధి, పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడానికి ఆయన ఎక్కువగా ప్రాధాన్యమిస్తూ ఉంటారు. గ్రామాల్లో ప్రజా సమస్యలు ప్రజల కన్నా ఆయనకే ఎక్కువగా తెలుసు. గ్రామాల్లో పర్యటించే సందర్భాల్లో సమస్యలను ఆయన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడమే తన అంతిమ లక్ష్యంగా భావిస్తూ ఉంటారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 10 నుండి 20 మందిని పేరుతో పిలుస్తూ ఆప్యాయంగా పలకరిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యుల సైతం పేరుతో పిలవడం ఎంతో గర్వంగా కార్యకర్తలు భావిస్తూ ఉంటారు. సర్పంచ్ ఎన్నికల్లో సైతం పోచారం బలపరిచిన అభ్యర్థులను గెలిపించి తీరడంలో ఆయనకు ఎవరూ సాటి లేరని చెప్పవచ్చు. గ్రామాల్లో సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లలేకపోవడమే పాపం గా భావించవచ్చు. ఎటువంటి సమస్యనైనా తన దృష్టికి తీసుకువెళ్తే మాత్రం పరిష్కరించి తీరుతారు. గ్రామాల్లో పర్యటించే సందర్భంలో ప్రజలు సమస్యలను లేవనెత్తకపోతే ఆయనకు చికాకుగా ఉంటుంది. నేటి తరంలో గ్రామాల్లో సమస్యలు ప్రజలు తల ఎత్తితే నాయకులు తలనొప్పిగా భావిస్తూ ఉంటారు. పోచారం శీనన్న విషయంలో మాత్రం సమస్యలను తన దృష్టికి తీసుకురాక పోతే అసంతృప్తికి లోనవుతారు. గ్రామాల్లో కొన్ని సమస్యలను పోచారమే గుర్తించి పోచారం నిధులు మంజూరు చేయించి అట్టి పనులను పూర్తి చేయించడంలో పూర్తి శ్రద్ధాసక్తులను చూపిస్తారు. ఇటువంటి మహానేత మరి ఎన్నో ఏళ్ళు ఇటువంటి పుట్టిన రోజులు జరుపుకోవాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి నియోజకవర్గ ప్రజలకు మరింత సేవలు అందించడంతోపాటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని ఈ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు.

## కొత్తపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కోటగిరి, ఫిబ్రవరి 11, నీలగిరి వార్తా ప్రతినిధి.**



కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే  పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో సహకార సంఘ ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వీట్లను అరటిపలను పంచిపెట్టారు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు అంగన్వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ సెంటర్లో పలకలను పుప్పల సైదయ్య చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో  ఉపసర్పంచ్ వడిత్య కమల బాయి గ్రామపంచాయతీ మెంబర్ లు  వెలుతుర్ల పార్వతి కొండారెడ్డి, కోటగిరి సతీష్ కుమార్ ,  మాజీ సొసైటీ డైరెక్టర్ అశోక్ రెడ్డి, పులిచర్ల లక్ష్మారెడ్డి , మాజీ ఏఎంసీ డైరెక్టర్ కోటగిరి సుదర్శన్, పుప్పల సాయిలు, పుప్పల సైదయ్య ఇట్టే గంగారం, రేణి ,సాయిలు ,గంగారాం , పోచయ్య, సాలూరి పెద్ద రాజన్న, మూలే రమణారెడ్డి, పులి చర్ల అశోక్ రెడ్డి, మాడెం సాయిలు , యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్లో తిరుగులేని శక్తిగా బిజెపి...!

# - జనం గుండెల్లో బిజెపి!!

- కరీంనగర్ బల్దియా పై కాషాయ జెండా ఎగరడం ఖాయం...
- ఎంఐఎం తో కాంగ్రెస్ లోపాయి కారి ఒప్పందం...
మైనార్టీ ఓట్లతో ఎన్నికల్లో గట్టెక్కలనే ప్రయత్నం..
- కాంగ్రెస్, ఎంఐఎం , బిఆర్ఎస్ ల కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

**కరీంనగర్ నీలగిరి వార్త**

భారతీయ జనతా పార్టీ జనం గుండెల్లో ఉందని, వరుసగా రెండుసార్లు జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కి బ్రహ్మరథం పట్టి, బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించారని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థులు మల్కా కొమరయ్య, అంజి రెడ్డిలను ఆశీర్వదించి గెలిపించారని, బిజెపి జనం గుండెల్లో ఉందనడానికి పార్లమెంటు, ఎమ్మెల్సీ ఫలితాలే నిదర్శనమని., నేడు జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా పట్టణ ప్రజలంతా బిజెపి వైపు ఉన్నారని, కార్పొరేషన్ ఫలితాల అనంతరం కరీంనగర్లో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించనుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి విజయ కేతనం ఎగురవేస్తుందని, కరీంనగర్ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుని, బల్దియా పై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రెండేళ్లయిన నగరపాలక సంస్థ అభివృద్ధి గురించి పట్టించుకోని , కార్పొరేషన్ కు ఒక్క పైసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై పట్టణ ప్రజలంతా ఆగ్రహంతో ఉన్నారన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది గుండు సున్న... నేడు ఈ ఎన్నికల్లో 40 సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, గడిచిన రెండేళ్లలో ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదనే భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. అందుకే మున్సిపల్ కార్పొరేషన్ లో గట్టెక్కడానికి చీకటి స్నేహితులు ఎంఐఎం తో లోపాయి కారి ఒప్పందం చేసుకొని , మైనార్టీ ఓట్లతో గట్టెక్కడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్ కలిసి కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే ఆశతో అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందన్నారు. అలాగే బి ఆర్ ఎస్ పార్టీకి ఎన్నికల్లో ఓటు వేయడం దండగని, ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కరీంనగర్ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. నేడు అధికారంలో లేని బి ఆర్ ఎస్ కు ఓటు వేసి ప్రజలు నష్టపోవద్దని, డివిజన్ అభివృద్ధిని ప్రమాదంలోకి నెట్టవద్దన్నారు. గతంలో కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు నగరపాలక సంస్థ అధికారాలను అప్పగించిన కరీంనగర్కు ఒరగా బెట్టిందేమీ లేదన్నారు. అందుకే నేడు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ , ఎంఐఎం, బిఆర్ఎస్ లకు తగిన బుద్ధి , గుణపాఠం చెప్పాలన్నారు. కరీంనగర్ అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్రంలోని మోదీ



ప్రభుత్వం కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ హోదా ఇచ్చి , వేలకోట్ల నిధులను అందించిందన్నారు. స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ పట్టణ రూపురేఖలు మారాయన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కట్టుబడి ఉన్నారన్నారు. కరీంనగర్ భవిష్యత్తు , అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# అత్యవసర శస్త్ర చికిత్సలు

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 10, నీలగిరి వార్త**

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించి మరోసారి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించారు. సుల్తానాబాద్ మండలానికి చెందిన 50 సంవత్సరాల మహిళ తీవ్ర కడుపు నొప్పితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చింది. గైనకాలజీ వైద్యురాలు డాక్టర్ అనసూయ ఆ మహిళను పరీక్షించగా గర్భాశయ ముఖద్వారం వద్ద గడ్డ ఏర్పడినట్లు గుర్తించారు. పరిస్థితి అత్యవసరంగా ఉండటంతో వెంటనే శస్త్ర చికిత్స నిర్వహించి ఆ గడ్డను సురక్షితంగా తొలగించారు. ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ అనసూయతో పాటు డాక్టర్ రవళిక, డాక్టర్ స్వాతి పాల్గొన్నారు.ఇదే సమయంలో ఓదెల మండలానికి చెందిన 37 మరియు 41 సంవత్సరాల ఇద్దరు మహిళలు కుడివైపు కడుపు నొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు స్కానింగ్‌తో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించగా పిత్తాశయపు మెడ భాగంలో రాయి ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ఇద్దరు మహిళలకు అవసరమైన అన్ని ముందస్తు పరీక్షలు పూర్తిచేసి, ఆధునిక పద్ధతిలో సూక్ష్మ రంధ్రాల ద్వారా నిర్వహించే పిత్తాశయ తొలగింపు శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు.ఈ శస్త్ర చికిత్సలను సూక్ష్మ రంధ్రాల శస్త్ర వైద్య నిపుణుడు డాక్టర్ అమర సింహా రెడ్డి ఆధ్వర్యంలో జనరల్ సర్జన్లు డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రాము, డాక్టర్ రామమం, డాక్టర్ భవాని మరియు డాక్టర్ స్వాతి కలిసి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ మూడు శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తైన సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇలాంటి క్లిష్టమైన శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉండటం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. అలాగే ప్రజలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నవజాత శిశు సంరక్షణ కేంద్రం సేవలు, గుండెకు సంబంధించిన ద్విమాన ఎకో పరీక్షలు, ఆధునిక సూక్ష్మ రంధ్రాల శస్త్ర చికిత్సలు, మూత్ర సంబంధిత వైద్య సేవలు, దంత చికిత్సల్లో భాగంగా రూట్ కెనాల్ సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సేవల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.



# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నేడు జరిగే పోలింగ్ ప్రక్రియని సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు





**నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 09**

యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం చౌటుప్పల్, పోచంపల్లి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు.మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బంది కి ఎన్నికల సామాగ్రి పంపిణి నిమిత్తం మెటీరియల్ పంపిణి ప్రక్రియను, భోజనం,ఏర్పాట్ల ను పరిశీలించి తగుసూచనలు చేశారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్,త్రాగునీరు,లంచ్, డిన్నర్ ఏర్పాట్లు బాగుండాలని, సిబ్బందిని,బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు చేర్చుట గాను ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని,బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా ఉన్నాయా లేవో సరిచూసుకోని సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.పకడ్బందీగా పోలింగ్ జరగాలి,దానికి అనుగుణంగా జిల్లాలోని 6 మున్సిపాలిటీలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.పోలింగ్ సిబ్బంది కూడా పోలింగ్ కేంద్రానికి సంబందించి అన్ని సామగ్రిని ఇక్కడే పరిశీలించి జాగ్రతగా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలి అన్నారు.రేపు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియని ప్రారంభించాలి.ఈ రోజు రాత్రి పోలింగ్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.ఓటర్ లు కూడా ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి,ఈ మున్సిపల్ క్ష ఎన్నికల్లో కూడా మన జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు చేయాలి అని అన్నారు.ప్రతీ పోలింగ్ స్టేషన్ లో జరుగుతున్న పోలింగ్ తీరు ను నిశితంగా పరిశీలించాలని.ఏమైనా సమస్య లు గమనిస్తే.వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ లెవల్2 పోటీలలో కేపీఎస్ విద్యార్థుల ప్రతిభ

**కొరుట్ల నీలగిరి వార్త**

కొరుట్ల మినీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ లెవల్2 క్రీడా పోటీలలో కేపీఎస్ విద్యార్థులు సత్తా చాటారు వివిధ విభాగాలలో విజయం సాధించిన విద్యార్థులు చెస్ (బాలురు): గుజ్జెటి పూజిత్ శివమణి షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ శ్రీలక్ష్మి 2వ స్థానంషాట్‌పుట్ లో డి. మనసా 1వ స్థానం, టి. సహస్ర సింగ్ 2వ స్థానం400 మీటర్ల పరుగుపందెం లో మనసా 2వ స్థానంఖో-ఖో లో హేమ చార్వి, టి. తాసిని 1వ స్థానంకబడ్డీ లో ఎన్. తేజస్విని 2వ స్థానం లో విజేతలుగా నిలిచారని విజేతలను జగిత్యాల జిల్లా డీఈఓ కే.రాము మరియు కోరుట్ల ఎంఈవో గంగుల నరేషం చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు మరియు మెమెంటోలు అందుకున్నారని
పాఠశాల ప్రిన్సిపాల్ & కరెస్పాండంట్ గుజ్జెటి వెంకటేష్ తెలిపారు.



# సుల్తానాబాద్ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం పరిశీలన

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-10 నీలగిరి వార్త**

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాన్ని పెద్దపల్లి డిసిపి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు అలాగే ఎన్నికల శాంతియుతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ, సీఐ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు..







# అవిశ్వాస తీర్మానంపై చర్చకు ఒకరోజు కేటాయింపు

## చర్చ రోజు 50మంది మద్దతు ఉండాల్సిందే

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 నీలగిరి వార్త**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షం సిద్ధమైంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రసంగానికి అనుమతించనందుకు, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేపై చర్యలు తీసుకోనందుకు నిరసనగా స్పీకర్‌పై ఓం బిర్లాపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైంది. మరి ఈ అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నియమనిబంధనలు ఇలావున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సీ) కింద లోక్‌సభ స్పీకర్ లేదా డిప్యూటీ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టొచ్చు. ఈ తీర్మానాన్ని సభ ఆమోదిస్తే స్పీకర్, లేదా డిప్యూటీ స్పీకర్ తమ పదవిని కోల్పోతారు. ఈ తీర్మానానికి సంబంధించి కనీసం 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాల్సి ఉంటుంది. లోక్‌సభ కార్యకలాపాల నిబంధనల ప్రకారం, లోక్‌సభ ఎంపీ ఎవరైనా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టొచ్చు. ఇందుకోసం లిఖిత పూర్వకంగా లోక్‌సభ సెక్రెటరీ జనరల్‌కు ముందస్తు నోటీసు ఇవ్వాలి. ఆ తరువాత సభలో నిర్వహించాల్సిన కార్యకలాపాల జాబితాలో ఈ తీర్మానాన్ని చేరుస్తారు. దీనిపై చర్చకు ఒక తేదీని కేటాయిస్తారు. ప్రస్తుతం ఈ తేదీని డిప్యూటీ స్పీకర్ నిర్ణయించనున్నారు. ఇక నిర్ణీత తేదీన లోక్‌సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడతారు. ఆ సమయంలో సభలో ఉన్న కనీసం 50 మంది ఎంపీలు తీర్మానికి మద్దతు తెలిపితేనే ఓటింగ్‌కు మార్గం సుగమం అవుతుంది. లేకపోతే ఆదిలోనే ఇది వీగిపోతుంది. తీర్మానాన్ని సభ ఓటింగ్‌కు స్వీకరించాక ఎంపీలు మూజువాణీ ఓటు ద్వారా లేదా ఇతర ప్రత్యామ్నాయ ఓటింగ్ విధానాల్లో తమ అభిప్రాయాన్ని తెలియజేస్తారు. ప్రతిపక్షాల తీర్మానం కొన్ని నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే డిప్యూటీ స్పీకర్ దాన్ని స్వీకరిస్తారు. అంటే ఎలాంటి సాంకేతిక, ఇతరత్రా లోపాలు ఉండకూడదు. తీర్మానంలో ప్రతిపక్షాలు పేర్కొన్న ఆరోపణలు స్పష్టంగా ఉండాలి. సభ్యుల వాదనలు, అభిప్రాయాలు, అన్వయాలు, అవమానకరంగా ఉండే వ్యాఖ్యలకు అవిశ్వాస తీర్మానంలో చోటు ఉండదు. ఇందుకు అనుగుణంగా ఉన్న తీర్మానాన్నే డిప్యూటీ స్పీకర్ స్వీకరిస్తారు. ఇక ఓటింగ్ రోజున సభలో ఉన్న మెజారిటీ ఎంపీలు అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటువేస్తేనే ప్రతిపక్షాల లక్ష్యం నెరవేరుతుంది. ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమికి 293 ఎంపీల మద్దతు ఉంది. ప్రతిపక్ష ఐఎన్‌డీఐఏ కూటమిలో 238 ఎంపీలే ఉన్నారు.

# ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## - సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి

**నీలగిరి వార్త ఫిబ్రవరి 10, పినపాక ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం.ఫిబ్రవరి 12 వ తేదీ గురువారం జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఐటీసీ, బిపిఎల్ గేటు ముందు ఎస్కే పాషా అధ్యక్షతన గేటు మీటింగ్ ఏర్పాటు చేసారు.. సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ అమలయితే కార్మికులకు ఉరితాళ్లుగా బిగించుకుంటాయని అన్నారు... 1926లో బ్రిటిష్ వారిని ఎదిరించి సాధించుకున్న యూనియన్ పెట్టుకునే హక్కును బిజెపి ప్రభుత్వం రద్దు చేయటానికి శ్రీకారం చుడుతుందని.. ఈ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసేందుకు దేశంలో ఉన్న అన్ని కార్మిక రంగాల కార్మికుల కు 8 గంటల నుండి 12 గంటలకు పని భారం పెంచే ప్రమాదం ముంచి ఉందని అన్నారు.. సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం మాట్లాడుతూ.. కార్మికులకు గొడ్డలి పెట్టుగా మారిన ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఫిబ్రవరి.12 న జరిగే దేశవ్యాప్త సమ్మెకు అన్ని రంగాల కార్మికులు ముందుండి కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు,కాంట్రాక్ట్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎస్కే పాసా అధ్యక్షులు కే వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు,ఎం వెంకటరెడ్డి బి. గోపాల్ రావు ఐ టి సి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# అవకతవకలపై పూర్తి విచారణ చేపట్టాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు: పి.ఐ.పి.ఆర్.ఎం.సి యూనిట్ 1 కొవ్వూరు కార్యాలయం పరిధిలోని పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ మరియు చింతలపూడి ఎత్తిపోతల పథకం నందు అనేక అవకతవకలు జరిగాయని దానిపై పూర్తి విచారణ జరిపించాలని లేబర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ బొంత రవి శ్యామ్ ప్రకాష్ కోరారు. కొవ్వూరు ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన తెలియజేసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం శ్యామ్ ప్రకాష్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో చింతలపూడి ఎత్తిపోతల పథకం నందు గోపాలపురం మండలం భీమోలు, గుడ్డిగూడెం గ్రామాల నష్టపరహారం ఇచ్చే విషయంలో రైతులకు డబల్ పేమెంట్ చేసి సుమారు ఏడు కోట్లు ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది అన్నారు. వాటిని అధికారులు గుర్తించి మూడున్నర కోట్లు వెనక్కి తీసుకున్నప్పటికీ ఇంకా మూడున్నర కోట్లు పుష్కర కాలమైన వెనక్కి కట్టించుకోవడంలేదని వారిపై రెవెన్యూ రికవరీ యాక్ట్ పెట్టి డబ్బులు రికవరీ చేయట్లేదని అన్నారు. దీనిలో అధికారులకు, మధ్య దళారులకు భారీగా ముడుపులు ముట్టయి అన్న అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై పూర్తి విచారణ చేపట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు.




# వాహనదారులపై చలాన్ల రూపంలో అధిక భారం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు : ఇటీవల ప్రభుత్వం సవరించిన రవాణా నిబంధనల కారణంగా వాహనదారులపై చలాన్ల రూపంలో అధిక భారం పడుతోందని కె.వి.కె. రంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల శ్రేయస్సు దృష్ట్యా నిబంధనలు అవసరమే అయినప్పటికీ, అధిక పెనాల్టీలు విధించడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గతంలో చలాన్ల మొత్తాలు తక్కువగా ఉండేవని, కానీ కొత్త నిబంధనలతో అధిక జరిమానాలు విధించడంతో ప్రజల్లో భయం, ఆందోళన పెరిగిందని ప్రభుత్వం పై వ్యతిరేకత ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిబంధనలు ఉల్లంఘించిన వారిని వెంటనే జరిమానాలు వేయకుండా, రెండు మూడు సార్లు హెచ్చరించాలని అధికారులకు సూచించినప్పటికీ, కొంతమంది అధికారులు ఆ మార్గదర్శకాలను పాటించడం లేదని తెలిపారు.నెలసరి టార్గెట్ల కోసం వాహనదారులపై ఎక్కువగా కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10,000, హెల్మెట్ లేకపోతే రూ.1,000, సిగ్నల్ జంప్ చేస్తే రూ.1,000 నుంచి రూ.5,000 వరకు, ఓవర్ స్పీడింగ్‌కు రూ.2,000, రాంగ్ పార్కింగ్‌కు రూ.500 వరకు జరిమానాలు విధిస్తున్నారని వివరించారు.ఈ అధిక జరిమానాల వల్ల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి , రవాణా మంత్రి వెంటనే జోక్యం చేసుకొని చలాన్ల మొత్తాలను తగ్గించాలని, ముందుగా మూడుసార్లు హెచ్చరించిన తర్వాత మాత్రమే జరిమానాలు విధించే విధానాన్ని అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం వాహనదారులను ఇబ్బంది పెట్టకుండా ప్రజానుకూల నిర్ణయాలు తీసుకోవాలని, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఇటీవల వాహనదారులపై విధించిన జరిమానాలు కోట్ల రూపాయల్లో వసూలైనట్టు తెలిపారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు

మంత్రాలయం, ఫిబ్రవరి 10 (నీలగిరి వార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపును మంగళవారం రోజున శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, జోషి ఆధ్వర్యంలో ప్రారంభించారు. జనవరి,ఫిబ్రవరి నెలల ఇరవై ఒక్క రోజులకు గాను మొత్తం మూడు కోట్ల ఎనిమిది లక్షల ముప్పై ఏడు వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయలు.. కాయిన్స్,రెండు కోట్ల తొంబై ఎనిమిది వేల పద మూడు వేల ఐదు వందల డెబ్బై ఒక రూపాయి.. కరెన్సీ, పది లక్షల ఇరవై నాలుగు వేలు.. బంగారు, పద మూడు గ్రాములు.. వెండి, ఒక వెయ్యి పద్దెనిమిది గ్రాములు వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు సౌకర్యాలను కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## - మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి

మంత్రాలయం, ఫిబ్రవరి 10

నీలగిరి వార్త

శ్రీశైలం లో భక్తులకు సౌకర్యాలను కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఆయన ఫోన్లో మీడియాతో మాట్లాడుతూ శివరాత్రి పండుగ ను పురస్కరించుకుని శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి ని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో శివ మాల ధరించి ఇరుముడితో వస్తూంటారు.వీరికి అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో అధికారులు ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో భక్తుల అధిక సంఖ్యలో తరలి రావడంతో రద్దీ పెరిగి పోయింది.దీంతో గంటల తరబడి క్యూ లైన్లో నిలిచి ఇబ్బంది పడ్డారు.ఈ క్రమంలో కొంత మంది శివ స్వాములు బారి కేడ్లు తొలగించి బయటకు రావడం తో సహనం కొల్పోయిన పోలీసులు ఏకంగా లాఠీఛార్జి చేయడం చాలా దారుణమన్నారు. ఫారెస్టు అధికారులు, దేవస్థానం అధికారులు ముందుగానే చర్చించి 1వ తేది నుంచి శివ స్వాములకు అనుమతి ఇచ్చింటే ఈ ఇబ్బందులు వచ్చేవి కాదని మండిపడ్డారు.ఇటీవల ఎమ్మిగనూరు మండలం కల్లుగోట్ల గ్రామంలో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు శ్రీశైలం లడ్డులో కూడా కల్తీ నెయ్యి కలిపారని మాట్లాడటం పద్దతి కాదు ఎలాంటి ఆధారాలు లేకుండా భక్తుల మనో భావాలను దెబ్బ తీసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడటం సిగ్గు చేట్టన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, అధికారులు స్పందించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అదే విధంగా టీటీడీ తరహా లో క్యూ లైన్లో ఉండే భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసి, క్యూ లైన్లలకు అనుగుణంగా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడమే కాకుండా భక్తులు స్నానాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.లడ్డు, ప్రసాదం విషయాల్లో కూటమి నాయకులు వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



# స్వర్ణ గ్రామ వార్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గం స్వర్ణ గ్రామ వార్డు ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని నియోజక వర్గ ఉద్యోగులు కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో గల స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించవలసిందిగా కోరుతూ కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కి స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు ఉద్యోగుల వినతి పత్రం ఇచ్చామని ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న యు ఎఫ్ ఎస్ సర్వే గురించి ఉద్యోగుల మీద వస్తున్న తీవ్రమైన పని ఒత్తిడి మరియు డిప్యూటేషన్లు వల్లన సిబ్బంది కొరత వల్ల వస్తున్న పని భారం కొరకు శాసన సభ్యులు వారికి విన్నవించుకున్నామని స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ఉద్యోగస్తులకు రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లు కల్పించవలసిందిగా మరియు ఆరు సంవత్సరముల సర్వీస్ పూర్తి చేసుకుంటువంటి ఉద్యోగస్తులందరికీ వారి అర్హత ను బట్టి పదోన్నతులు కల్పించవలసినదిగా డిజిటల్ అసిస్టెంట్ వారికి ప్రమోషన్ ఇప్పించవలసిందిగా కోరి యున్నారు. దీనిపై శాసనసభ్యులు స్పందిస్తూ రాష్ట్రంలో గల అందరూ స్వర్ణ గ్రామ మరియు స్వర్ణ వార్డు ఉద్యోగులకి న్యాయం చెయ్యి దిశగా ప్రయత్నిస్తాను అని హామీ ఇచ్చారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపని చిన్ని కొవ్వూరు పట్టణ టిడిపి అధ్యక్షులు అర్జిల్లీ రామకృష్ణ, గెడ్డం జగన్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి - నిరుపేదల వైద్య చికిత్సకి ఆర్ధిక భరోసా

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వూరు మండలం పసివేదల తాళ్లపూడి మండలం తాడిపూడి అన్నదేవరపేట, పెద్దేవం, మలకపల్లి, చాగల్లు మండలం చాగల్లు ఊనగట్ల గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనింది నుండి మంజూరైన 6,30,00/- ల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపని చిన్ని ఎంపీపీ, కాకర్ల నారాయుడు టిడిపి కొవ్వూరు పట్టణ అధ్యక్షులు, అర్జిల్లి రామకృష్ణ , కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ జనసేన పార్టీ కొవ్వూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు కె నవ్య మద్దిపాటి ప్రకాశం వేమగిరి వెంకట్రావు , పెనుమాక జయరాజు , ఉప్పులూరి రమేష్ , ఉండవల్లి గోపాల్, ఎరుబండి వెంకట్రావు కూటమి నాయకులు పాల్గొన్నారు..



# వైకాపా ప్రభుత్వంలో అన్నదేవరపేట సొసైటీ అభివృద్ధి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తాళ్లపూడి మండలం లోనిఅన్నదేవరపేట సొసైటీ పెట్రోల్ బంక్ మూత పడటానికి కారణం ఎన్డీయే ప్రభుత్వ తప్పిదమే కానీ, వైకాపా ది కాదని సొసైటీ మాజీ అధ్యక్షులు, సీనియర్ వైకాపా నాయకులు పోసిన శ్రీ కృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. ఇటీవల బంక్ ను పునః ప్రారంభించిన నేపధ్యం లో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గత వైకాపా ప్రభుత్వం పెట్రోల్ బంక్ ను నడపలేక మూత వేశారని పేర్కొంటూ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని, అన్నదేవరపేట సొసైటీ కి స్థిరాస్థులు కొనుగోలు చేసిన ఘనత కానీ, ఆర్థికంగా బలపడేందుకు సొసైటీ అద్వర్యం లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసిన ఘనత కానీ తమ వైఎస్సార్సీపీ ప్రభుత్వానిదేనని పోసిన పేర్కొన్నారు. బంక్ పునః ప్రారంభించిన సందర్భం లో కొవ్వూరు ఎమ్మెల్యే మాట్లాడిన తీరు సరైనది కాదని పోసిన అన్నారు. అన్నదేవరపేట సొసైటీ కి గ్రామం లోనే మల్టీ పర్పస్ గోడౌన్ సి.పి లాండ్ లో 40 లక్షలతో నిర్మించామని, వ్యాపార అభివృద్ధి లో భాగంగా పెట్రోల్ బంక్ కోసం 46 సెంట్లు భూమి ని సొసైటీ తరపున 30 లక్షలు తో కొని, 50 లక్షలు తో పెట్రోల్ బంక్ చేపట్టామని గుర్తు చేశారు. ప్రభుత్వం మారే వరకు అధ్యక్షునిగా చేశానని, ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక స్పెషల్ ఆఫీసర్ పాలన లో బంక్ ను మూసి వేశారని, రిటైల్ లైసెన్స్ కోసం మూసి వేసి ఆ నేపన్ని తమ పార్టీకి రుద్దాలనుకోవటం హాస్యాస్పదం గా ఉందన్నారు. బంక్ మూత వేసింది, తిరిగి ప్రారంభించింది ఎన్డీయే ప్రభుత్వమేనని తమ ప్రభుత్వం కాదని, సొసైటీ కి ఆస్థులను సమకూర్చింది మాత్రం తామే నని ఆయన తెలిపారు. కాగా బు క్ పునః ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు మూత వేసి ఉంచిన పరిస్థితి ప్రస్తుత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు.




# ఫిబ్రవరి 15న భారత్, పాకిస్తాన్ జట్ల పోరు!



తప్పని పరిస్థితుల్లో పాకిస్తాన్ తోక ముడిచింది. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా చివరికి తన నిర్ణయం మార్చుకోవలసి వచ్చింది. పాకిస్తాన్ ప్రభుత్వం తమ జట్టు టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడదని ఫిబ్రవరి 1న ప్రకటించింది. కొన్ని రోజుల హైడ్రామా తర్వాత, పాకిస్తాన్ జట్టు టీమిండియాతో మ్యాచ్ ఆడుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదట పాక్ కి 3 కండీషన్లు పెట్టింది. అయితే ×జజ వాటిని అంగీకరించలేదు. దాంతో చివరికి పాకిస్తాన్ ప్రభుత్వం, పీసీబీ దిగి రావాల్సి వచ్చింది. ఇప్పుడు భారత్, పాకిస్తాన్ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ప్రేమికులు ఎదురుచూస్తున్నారు. టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ ఆసియా జట్లు గ్రూప్-ఖాలో ఉన్నాయి. భారత్ తన మొదటి మ్యాచ్‌లో అమెరికా (ఖూూా)ని ఓడించగా, నెదర్లాండ్స్‌తో జరిగిన తన మొదటి మ్యాచ్‌లో పాకిస్తాన్ విజయం సాధించింది. పాకిస్తాన్ నెక్ట్స్ మ్యాచ్ అమెరికాతో తలపడనుంది. భారత్ గురువారం నాడు తమ రెండో మ్యాచ్ నమీబియాతో ఆడనుంది. తమ మూడవ మ్యాచ్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు ఢీకొంటాయి. మైదానం బయట మాటల తూటాలు పేల్చుతున్న పాక్ జట్టు మ్యాచులో ఏం చేస్తుంది, ఎలాంటి ప్రదర్శన చేస్తుంది అనేది ఆసక్తికరంగా మారింది. టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్, పాకిస్తాన్ జట్ల పోరు 27వ మ్యాచ్ అవుతుంది. ఈ మ్యాచ్ ఆదివారం (ఫిబ్రవరి 15న) ఐసీసీ షెడ్యూల్ చేసింది.భారత్, పాక్ మధ్య మ్యాచ్ తటస్థ వేదికలో జరుగుతుంది. గత కొన్నేళ్లుగా పాక్ లో మ్యాచులు ఆడటం లేదు. అయితే ఐసీసీ ఈవెంట్లలో మాత్రం ×జజ ఈవెంట్స్‌లో భారత్ లో మ్యాచ్‌లు నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ తరువాత పాక్ జట్టు భారత్ రావడానికి నిరాకరిస్తోంది. భారత్ సైతం పాక్ తో స్వదేశంలో మ్యాచులకు సిద్ధంగా లేదు. టీ20 వరల్డ్ కప్ లో ఈ జట్లు తటస్థ వేదిక అయిన కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో జరుగుతుంది. ఈసారి పొట్టి ప్రపంచ కప్‌ను భారత్, శ్రీలంక జట్లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఫిబ్రవరి 15న టీ20 ప్రపంచ కప్‌లో మొత్తం 3 మ్యాచ్‌లు ఉన్నాయి. టీమిండియా, పాకిస్తాన్ మ్యాచ్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ 6:30 గంటలకు వేస్తారు. భారత్, పాక్ మ్యాచ్ కనుక వీకెండ్ అందులోనూ ఆదివారం వచ్చేలా ఐసీసీ షెడ్యూల్ చేసింది. ఈ మ్యాచ్ బ్రేక్ 10 సెకన్ల యాడ్ సైతం ఐసీసీకి కోట్లలో ఆదాయం సమకూరుస్తుంది. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో భారత్, పాకిస్తాన్ టీ20 ప్రపంచ కప్ మ్యాచ్ లైవ్ ఇస్తారు. రాత్రి 7 గంటలకు ఈ ఉత్కంఠభరిత పోరు ప్రారంభం కానుంది.




## యూఏఈపై 10 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ విజయం

టీ20 ప్రపంచకప్ 2026లో న్యూజిలాండ్ జట్టు మరోసారి తన ఆటతీరుతో అదరగొట్టింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో కివీస్ ఓపెనర్లు టిమ్ సిఫర్ట్, ఫిన్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగి జట్టుకు 10 వికెట్ల భారీ విజయాన్ని అందించారు. చెన్నైలోని చెపాక్ మైదానం వేదికగా మంగళవారం జరిగిన ఈ పోరులో న్యూజిలాండ్ ఏకపక్షంగా ఆధిపత్యం చాటింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన యూఏఈ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. ఓపెనర్లు మహమ్మద్ వసీమ్, అలీషాన్ షరాపు జట్టుకు మంచి ఆరంభం ఇచ్చారు. కివీస్ బౌలర్లకు చుక్కలు చూపించిన ఆ జోడీ పవర్‌ప్లేలోనే బౌండరీలు రాబట్టింది. ముఖ్యంగా వసీమ్ దూకుడుగా ఆడుతూ బౌలర్లపై ఒత్తిడి తెచ్చాడు. వసీమ్ 45 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో అజేయంగా 66 పరుగులు చేశాడు. షరాపు 47 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 55 పరుగులు సాధించి అర్ధ శతకం పూర్తి చేశాడు. వీరిద్దరి భాగస్వామ్యంతో యూఏఈ గౌరవప్రదమైన స్కోరు సాధించింది. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినా చివరి ఓవర్లలో వేగంగా పరుగులు జోడించి 173 పరుగుల లక్ష్యాన్ని నిలబెట్టగలిగింది. 174 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఓపెనర్లు మాత్రం ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వలేదు. టిమ్ సిఫర్ట్, ఫిన్ అలెన్ ఇద్దరూ ఆరంభం నుంచే దాడి ధోరణి ప్రదర్శించారు. ఫోర్లు, సిక్సర్లతో బౌండరీల వర్షం కురిపిస్తూ స్కోరు బోర్డును వేగంగా నడిపించారు. సిఫర్ట్ కేవలం 42 బంతుల్లోనే 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 89 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరోవైపు అలెన్ 50 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 84 పరుగులు సాధించాడు. ఇద్దరూ పోటీగా ఆడుతూ యూఏఈ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చాటారు. సిఫర్ట్ 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, అలెన్ 27 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. వీరిద్దరి మధ్య 175 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొంది. ఇది టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఏ వికెట్‌కైనా నమోదైన అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం. ఈ రికార్డు స్టాండ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చేశారు. కేవలం 15.2 ఓవర్లలోనే ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా లక్ష్యాన్ని ఛేదించి న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది.వ యూఏఈ బౌలర్లలో లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్ హైదర్ అలీ తప్ప మరెవరూ ప్రభావం చూపలేకపోయారు. ఎక్కువగా లెంగ్త్ బాల్స్ వేయడంతో కివీస్ బ్యాటర్లు వాటిని సులభంగా బౌండరీలకు తరలించారు. అలెన్ తన ఇన్నింగ్స్‌లో టీ20 అంతర్జాతీయాల్లో 100 సిక్సర్ల మైలురాయిని కూడా అందుకోవడం మరో ప్రత్యేకత. ఈ విజయంతో న్యూజిలాండ్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలిచి పాయింట్ల టేబుల్?లో తన స్థానం బలోపేతం చేసుకుంది. గత ఎడిషన్‌లో నిరాశపరిచిన కివీస్ ఈసారి మాత్రం గట్టి హెచ్చరికలు పంపుతున్నట్టు కనిపిస్తోంది.

## రోహిత్, కోహ్లీలకు భారీ షాక్ ఇచ్చిన బీసీసీఐ



భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025-26 సీజన్‌కు (అక్టోబర్ 1, 2025 నుండి సెప్టెంబర్ 30, 2026 వరకు) సంబంధించి టీమిండియా సీనియర్ పురుషులు, మహిళా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టులను సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈసారి బోర్డు తన కాంట్రాక్ట్ విధానంలో అనూహ్య మార్పులు చేస్తూ సీనియర్ ఆటగాళ్లకు షాక్ ఇచ్చింది. ఈ ఏడాది బీసీసీఐ తీసుకున్న అత్యంత కీలక నిర్ణయం 'గ్రేడ్ ఏం' ) కేటగిరీని పూర్తిగా తొలగించడం. గత సీజన్ వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలు ఈ టాప్ గ్రేడ్‌లో ఉండేవారు. అయితే, తాజా జాబితాలో దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను గ్రేడ్-బి కి తగ్గించారు. కారణం ఇదే: రోహిత్, కోహ్లీలు ఇప్పటికే టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి, ప్రస్తుతం కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. మూడు ఫార్మాట్లలో ఆడే ప్లేయర్లకు మాత్రమే అత్యున్నత గ్రేడ్ ఇవ్వాలనే నిబంధనతో ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాంట్రాక్టుల్లో గ్రేడ్-ఏ అత్యున్నత కేటగిరీగా ఉంది. ఇందులో కేవలం ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే చోటు దక్కింది. టెస్టులు మరియు వన్డేలకు కెప్టెన్‌గా శు భ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టిన గిల్, గ్రేడ్-బి నుండి గ్రేడ్-ఏకి ప్రమోషన్ పొందాడు. జస్ప్రీత్ బుమ్రా: స్టార్ పేసర్ బుమ్రా తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.రవీంద్ర జడేజా: సీనియర్ ఆల్‌రౌండర్ జడేజా కూడా గ్రేడ్-ఏలోనే కొనసాగుతున్నారు. గ్రేడ్ల వారీగా ఆటగాళ్ల జాబితా:గ్రేడ్-బి: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, శ్రేయస్ అయ్యర్.గ్రేడ్-సి: తెలుగు ఆటగాళ్లు తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డితో పాటు అక్షర్ పటేల్, సంజు శాంసన్, రింకూ సింగ్, శివమ్ దూబే, అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మ వంటి 16 మందికి చోటు దక్కిందిస్టలో చోటు దక్కలేదు. మహిళా విభాగంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ గ్రేడ్-ఏలో కొనసాగగా, అద్భుత ప్రదర్శన చేసిన జెమీమా రోడ్రిగ్స్ గ్రేడ్-బి నుండి గ్రేడ్-ఏకి ప్రమోషన్ పొందింది. గతేడాది 34 మందికి కాంట్రాక్టులు ఉండగా, ఈసారి ఆ సంఖ్యను 30 మందికి తగ్గించింది.





## నమీబియాపై 7 వికెట్ల తేడాతో నెదర్లాండ్స్ విజయం

టీ20 వరల్డ్?కప్?లో నెదర్లాండ్స్? బోణీ కొట్టింది. దిల్లీ వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్?లో 7 వికెట్ల తేడాతో నెగ్గింది. నమీబియా నిర్దేశించిన 157 పరుగుల లక్ష్యాన్ని నెదర్లాండ్స్ 3 వికెట్లు కోల్పోయి 18 ఓవర్లలోనే ఛేదించింది. నెదర్లాండ్స్ బ్యాటర్లలో బాస్ డి లీడే (72 పరుగులు, 48 బంతుల్లో) హాఫ్ సెంచరీతో అదరగొట్టగా, కొలిన్ (32 పరుగులు), మైకెల్ లెవిట్ (28 పరుగులు) రాణించారు. నమీబియా బౌలర్లలో బెర్నాండ్, రుబెన్, జాన్ నికోల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఆల్?రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన నెదర్లాండ్ ప్లేయర్ బాస్ డి లీడేకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.అంతకుముందు బ్యాటింగ్ చేసిన నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 156 పరుగులు చేసింది. జాన్ నికోల్ (42 పరుగులు) టాప్ స్కోరర్. జాన్ ఫ్రైలింక్ (30 పరుగులు), జేజే స్మిత్ (22 పరుగులు) రాణించారు. కెప్టెన్ ఎరాస్మస్ (18 పరుగులు, 9 బంతుల్లో) వేగంగా ఆడే క్రమంలో ఔటయ్యాడు. మిగిలిన బ్యాటర్లు స్టీన్?కాంప్ (6 పరుగులు), జేనె గ్రీన్ (9 పరుగులు), రుబెన్ (9 పరుగులు), లీచర్ (6 పరుగులు), విల్లెమ్ (4 పరుగులు) విఫలమయ్యారు. నెదర్లాండ్స్ బౌలర్లలో వాన్ బీక్, బాస్ డి లీడ్ చెరో 2, క్లాసిన్, ఆర్యన్ దత్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు.టీ20 వరల్డ్?కప్?లో నెదర్లాండ్స్?కు ఇది 11వ విజయం. అసోసియేటెడ్ (టెస్టు హోదా లేని జట్లు) జట్లలో అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా నెదర్లాండ్స్ అగ్రస్థానంలోనే కొనసాగుతోంది. ఈ లిస్ట్?లో నెదర్లాండ్స్? తర్వాత స్థానంలో స్కాట్లాండ్ ఉంది. ఆ జట్టు 8 విజయాలతో రెండో ప్లేస్?లో కొనసాగుతోంది.కాగా, ఈ ప్రపంచకప్ టోర్నమెంట్?లో నెదర్లాండ్స్ తొలి మ్యాచ్?లో విజయం అంచల దాకా వెళ్లింది. కొలంబో వేదికగా ఈ నెల 07న పాకిస్థాన్? ఢీ కొట్టిన నెదర్లాండ్స్? దాదాపు ఆ జట్టును ఓడించినంత పని చేసింది. ఆ మ్యాచ్?లో తొలుక బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ 19.5 ఓవర్లలో 147 ఆలౌట్ అయ్యింది. అయితే అనంతరం రెండో ఇన్నింగ్స్?లో మంచి బౌలింగ్?తో పాకిస్థాన్?ను నిలువరించింది. 24 బంతుల్లో 34 పరుగులు చేయాల్సిన దశలో సులువుగా పాక్ విజయం సాధిస్తుందని భావించారు. కానీ 17వ ఓవర్లో 1 పరుగే ఇచ్చి 1 వికెట్ తీశాడు లోగన్. దీంతో సమీకరణం 18 బంతుల్లో 33 పరుగులుగా మారింది. 18వ ఓవర్లోనూ 4 పరుగులే రావడంతో చివరి రెండు ఓవర్లలో పాక్? విజయానికి 29 పరుగులు అవసరం అయ్యాయి. దీంతో నెదర్లాండ్స్ సంచలనం చేయడం పక్కా అని భావించారు. కానీ, 19వ ఓవర్లో ఫహీమ్ అష్రఫ్ 3 సిక్స్?లు, ఒక ఫోర్?తో 24 పరుగులు బాది మ్యాచ్?ను తమవైపునకు తిప్పుకున్నాడు. ఆఖరి ఓవర్లో తొలి బంతికి సింగిల్, మూడో బంతికి ఫోర్ రావడంతో పాక్ నెగ్గింది. అలా గెలుపు అంచులదాకా వెళ్లిన నెదర్లాండ్స్ తృటిలో మిస్ చేసుకుంది. కానీ తాజా మ్యాచ్?లో ఎలాంటి పొరపాట్లు చేయకుండా చివరి దాకా కసిగా ఆడి విజయం సాధించింది. ఇక ఈ టోర్నలో నెదర్లాండ్స్ తమ తదుపరి మ్యాచ్ ఈనెల 13న యూఎస్ఏతో తలపడాల్సి ఉంది.

## మైఖేల్ లీస్క్ కొత్త రికార్డు



స్కాటిష్ క్రికెటర్ మైఖేల్ లీస్క్ 2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లో చరిత్ర సృష్టించాడు. ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో విజయం సాధించింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ చేతిలో ఓడిపోయిన స్కాట్లాండ్.. టోర్నమెంట్‌లో తొలి విజయం నమోదు చేసింది. లీస్క్ ఆల్ రౌండ్ ఆటతో ఆకట్టుకున్నాడు. టీ20 ప్రపంచ కప్‌లో తన జట్టు తొలిసారిగా 200 పరుగుల స్కోరును చేరుకోవడంలో సహాయపడ్డాడు. ఈ బ్యాట్స్‌మన్ 5 బంతుల్లో 22 పరుగులు చేశాడు. 2 ఫోర్లు, 2 సిక్సర్లు బాదాడు. అతను 440 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అతను 4 వికెట్లు కూడా పడగొట్టాడు. కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చాడు. తద్వారా లీస్క్ టీ20 ప్రపంచ కప్‌లో అత్యంత వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అది కూడా అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో దంచి కొట్టాడు. గతంలో, ఈ రికార్డు వెస్టిండీస్‌కు చెందిన డ్వేన్ స్మిత్ పేరిట ఉంది.